


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక :180 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 6 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :180 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 6 MARCH 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


# బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ మీడియా సమావేశం
- అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదని ఆగ్రహం
- అందుకే మీడియా ముందుకు వచ్చామన్న మాజీ సీఎం
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదని ఎద్దేవా
- ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది బోడి సున్నా అంటూ విమర్శ



**పెన్ పవర్ డెస్క్:** 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' అని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు మోసం తప్ప ఏమీ చేయడం లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈరోజు తాడేపల్లిలోని తమ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. "చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదు. దత్తపుత్రుడితో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టో హామీలపై అడిగితే వారి నుంచి సమాధానం రావడం లేదు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికి బాండ్లు కూడా పంచారు. ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది మాత్రం బోడి సున్నా" అని జగన్ ఆరోపించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అన్నారని, రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని జగన్ తెలిపారు. అలాగే ఏపీసీఓఎస్ ద్వారా 96,000 మందికి ఉద్యోగాలు కల్పించామని, ఆర్‌టీసీ విలీనం ద్వారా 58,000 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం 6.31 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జాబ్స్ ఇచ్చామని మాజీ సీఎం వివరించారు.

## పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?

- పవన్ కల్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు
- జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్న నారా లోకేశ్
- అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ మనిషి కార్పొరేటర్ కు ఎక్కువ... ఎమ్మెల్యేలకు తక్కువ... జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ పవన్ పై జగన్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై లోకేశ్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎంపై జగన్ వి దిగజారుడు మాటలని విమర్శించారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని అన్నారు. అసలు పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, అధికారం కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని లోకేశ్ విమర్శించారు. పరదాల ప్రభుత్వం పోయాక

వివరాలు 2లో..

## అమెరికాకు కెనడా వార్నింగ్




- కెనడాపై 25 శాతం సుంకం విధించిన ట్రంప్
- మస్క్ కు చెందిన స్టార్ లింక్ తో డీల్ రద్దు చేశామన్న డగ్ ఫోర్డ్
- అమెరికా కూడా నొప్పి అనుభవించాలని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మిత్రుడు, శత్రువు అనే తేడా లేకుండా ట్రంప్ అందరిపై భారీ సుంకాలు విధిస్తున్నారు. తమ పొరుగు దేశం కెనడాపై కూడా 25 శాతం సుంకం విధించారు. ఈ నేపథ్యంలో కెనడా తీవ్రంగా ప్రతిస్పందించింది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్ లింక్ తో ఉన్న

వివరాలు 2లో..

## కేదార్‌నాథ్ రోప్‌వేకి కేంద్ర కేబినెట్ ఆమోదం



**పెన్ పవర్ డెస్క్:** కేదార్ నాథ్ వేళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సోన్ ప్రయాగ్-కేదార్ నాథ్, హేమకుండ్ సాహిబ్ రోప్ వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం (మార్చి 5) జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఈ రెండు ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ మేరకు కేబినెట్ భేటీ వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణమ్ మీడియాకు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం కేదార్‌నాథ్, హేమకుండ్ సాహిబ్ అనే రెండు రోప్‌వే ప్రాజెక్టులకు

వివరాలు 2లో..

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?



- పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అంటూ షర్మిల వ్యాఖ్యలు
- ఈ కుట్రకు కర్త, కర్మ, క్రియ జగనే అంటూ విమర్శలు
- పోలవరంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:** పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్ర లో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్

వివరాలు 2లో..

## చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు

- ఏపీకి పని చేసిన వ్యక్తిని తెలంగాణకు నియమిస్తే న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్న
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అన్న హరీశ్ రావు
- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగితే రంగనాయకసాగర్‌లోకి నీరు ఎలా వచ్చిందని ప్రశ్న

**పెన్ పవర్ డెస్క్:** చంద్రబాబునాయుడి చేతి కింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదా రులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శిం చారు. 2014 నుండి 2019 వరకు చంద్ర బాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల

వివరాలు 2లో..



## జగన్ ను క్షమించి వదిలేస్తున్నాం.... అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన స్పీకర్

- ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానన్న జగన్
- కనీసం 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదన్న అయ్యన్న
- జగన్ అన్నీ తెలిసే అబద్ధాలు ఆడుతున్నాడని ఆగ్రహం

**పెన్ పవర్ డెస్క్:** తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్ష నేత హోదా ఉంటేనే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉంటుం దని ఆయన అంటున్నారు. ఈ నేపథ్యంలో, జగన్ కు ప్రతిపక్ష నేత హోదా అంశంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.

వివరాలు 2లో..



## రామ్ గోపాల్ వర్మకు మరోసారి సీఐడీ అధికారుల నోటీసులు

- 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమాకు సంబంధించి కేసు
- వర్మకు సీఐడీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చిన వైనం
- ఈ కేసులో ఇంతకుముందు జారీ అయిన నోటీసులపై తెలంగాణ హైకోర్టులో వర్మ పిటిషన్
- కేసు ట్రయల్ కొనసాగుతుండగానే ఆర్‌జీవీకి సీఐడీ నుంచి మరోసారి నోటీసులు

వివరాలు 2లో..




## యుద్ధానికి సిద్ధమే.. ట్రంప్ తీరుపై చైనా రియాక్షన్

**పెన్ పవర్ డెస్క్:** ట్రంప్ తారీఫ్ ప్రకటనలపై సీరియస్‌గానే తీసుకుంది.. అమెరి కా యుద్ధానికి సిద్ధమవుతోందని ఆరోపిస్తోంది.. అదే గనక జరిగితే మేం కూడా యుద్ధానికి సిద్ధం అని ప్రకటించింది.

వివరాలు 2లో..



## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ప్రకటించిన పవన్ కల్యాణ్

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న నాగబాబు
- నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన చంద్రబాబు
- నాగబాబు మంత్రి కావడం ఇక లాంఛనమే



**పెన్ పవర్ డెస్క్:** జనసేన నాయకుడు కొణిదెల నాగబాబు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడంలో ఫుల్ క్లారిటీ వచ్చింది. కూటమి అభ్యర్థిగా ఆయన ఎమ్మెల్యే కోటా

వివరాలు 2లో..

## 'అన్నదాత సుఖీభవ' పథకంపై కీలక ప్రకటన చేసిన అచ్చెన్నాయుడు




- మే నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్న అమలు చేస్తామన్న అచ్చెన్నాయుడు
- అర్హత కలిగిన రైతులకు రూ. 20 వేలు ఇస్తామని వెల్లడి
- రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:** మే నెల నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగిన రైతులందరికీ రూ. 20 వేల నగదు అందజేస్తామని చెప్పారు. కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' అమలుపై విధివిధానాలను ఖరారు చేస్తున్నామని తెలిపారు. రైతులను గత వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని... కూటమి ప్రభుత్వం రైతులకు అండగా

వివరాలు 2లో..

## ఎంపీ స్థానాల పునర్విభజనపై హీరో విజయ్ ఆందోళన



- జనాభా లెక్కల ఆధారంగా ఎంపీ స్థానాల పునర్విభజన చేయాలనుకుంటున్న కేంద్రం
- దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విజయ్
- యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో స్థానాలు పెరిగితే సహించబోమని హెచ్చరిక

వివరాలు 2లో..

## ఢిల్లీలో అమిత్ షా, నిర్మలా సీతారామన్ లను కలిసిన సీఎం చంద్రబాబు

- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కేంద్రమంత్రులతో వరుస భేటీలు
- రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై వారితో చర్చ
- చంద్రబాబు వెంట రాష్ట్ర ఎంపీలు



**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఢిల్లీ ఎయిర్ పో ర్టులో ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలి కారు. అనంతరం చంద్ర బాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మం త్రి నిర్మలా సీతారామన్ లను కలిశారు. ఏపీకి చెందిన పలు అంశాలపై వారితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలు, అమరావతి,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆగని మల్టీ మార్కెటింగ్ మోసాలు

పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ! తక్కువ టైమ్‌లో.. ఎక్కువ ఆదాయం! ఇంట్లో నుంచే.. బీరువాల నిండా సంపాదించండి! ఇలాంటి ప్రకటనలతో.. ముందూ వెనకా ఆలోచించకుండా.. అత్యాశకు పోయి ఎంతో మంది భారీగా నష్టపోతున్నారు. నెట్‌వర్కింగ్ పేరుతో కొందరు కేటుగాళ్లు నట్టేట ముంచేస్తున్నారు. బిజినెస్, ప్రొడక్ట్, మార్కెటింగ్ అంటూ తెలివిగా మోసం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో.. ఈ తరహా మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు పెరిగిపోయాయ్. ఇప్పటికైనా మేలుకోని.. తేరుకోకపోతే.. భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.తక్కువ టైంలో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చు. ఎంతమంది ఏజెంట్లని చేర్పిస్తే అన్ని రివార్డులు, పాయింట్లు, రిఫర్ చేస్తే బోనస్‌లు వస్తాయని ఆశ చూపే దందాలు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోయాయ్. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. ఈ దేశంలో మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు మళ్లీ పెరుగుతున్నాయ్. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, హెర్బల్ ప్రొడక్ట్స్, హెల్త్ కేర్ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ, నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్, ఎలక్ట్రిక్ బైకుల అమ్మకాల పేరిట అడ్డంగా మోసం చేస్తున్నారు. పిరమిడ్ మోడల్ తరహా మోసాలు చేసే కేటుగాళ్లంతా.. ఇప్పుడిదే పనిలో ఉన్నారు. తమ దగ్గర ప్రొడక్టులు కొని మార్కెట్‌లో విక్రయిస్తే.. భారీ లాభాలు వస్తాయని చెప్పి.. జనం ఆశల్ని, అమాయకత్వాన్ని క్యాష్ చేసుకునే ఏజెంట్లు ఎందరో ఉన్నారు.వి-కెన్, ఆమ్‌వే, క్యూ నెట్, వెస్టీజ్, హెర్బల్ లైఫ్, సంకల్ప్ మార్ట్, ఆఐజి టెక్నాలజీస్, ఫ్లైడే అప్ కన్సల్టెన్సీస్.. ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాంతాడంత ఉంటుంది. ఈ జాబితాలోనే ఇప్పుడు చేసింది ఏడీఎంఎస్ వ-బైక్స్.. ప్రతిసారీ కంపెనీ పేరు మారుతుంది. దాని బిజినెస్ మారుతుంది. అందులోని స్కీమ్ మారుతుంది కానీ.. స్కామ్ మాత్రం మారదు. అదే స్క్రిప్ట్, అదే సినిమా. అందులో క్యారెక్టర్స్ మారతాయి కానీ.. మోడల్ మారదు. లైఫ్‌లో సక్సెస్ అయ్యేందుకు.. దీనిని మించిన అవకాశం మరొకటి లేదు.. రాదు అని కథలు చెబుతారు. మిమ్మల్ని మోటివేట్ చేస్తారు. బ్రెయిన్ వాష్ చేస్తారు.వాళ్ల దారిలోకి తెచ్చుకుంటారు. మనల్ని మోసం చేయడమే కాదు.. మన చేత మరో నలుగురైదుగురిని మోసం చేయమని చెబుతారు. డబ్బుల మీదున్న ఆశతో.. ఎంతో మంది అమాయకులు ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల ఏజెంట్లు చెప్పింది విని మోసపోతున్నారు. వాళ్లు చెప్పినట్లుగా చేస్తూ.. మిగతా వాళ్లు కూడా నష్టపోయేందుకు కారకులవుతున్నారు. ఇలా.. వందల కోట్లలో వసూలు చేసి.. బోర్డు తిప్పేసిన కంపెనీల లిస్టు చాలానే ఉంది. ఈజీగా మనీ వస్తుందని ఆశపడితే.. తర్వాత నష్టపోవాల్సిందే మీరేనని మార్కెట్ నిపుణులు, పోలీసులు హెచ్చరిస్తున్నారు.ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోడల్‌లో.. కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన స్కామే.. ఏడీఎంఎస్ ఈ-బైక్స్. బైక్‌ల పేరుతో వ్యాపారం మొదలుపెట్టిన కంపెనీ.. ఆ బైక్‌లు అమ్మకుండా.. చైన్ మార్కెటింగ్ వ్యాపారం చేస్తోంది. రిజిస్ట్రేషన్, మెంబర్‌షిప్, ఐడీ జనరేషన్ అని చెబుతూ.. జనాల నుంచి డబ్బులు వసూలు చేసి.. వారినే మార్కెటింగ్ ఏజెంట్లుగా మార్చేస్తోంది. జనం డబ్బుతో.. వాళ్లు వ్యాపారం చేస్తూ.. వేల కోట్లు వెనకేస్తున్నారు. కొద్దో గొప్ప డబ్బులకు ఆశపడి.. ఈ స్కీమ్‌లో ఏజెంట్లుగా చేరుతున్న వాళ్లెందరో ఉన్నారు.ఎప్పుడైతే.. సైబర్ మోసాలపై జనంలో అవగాహన పెరగడం మొదలైందో.. కేటుగాళ్లంతా ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్‌పై కన్నేశారు. చైన్ బిజినెస్ పేరుతో.. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా ప్రకటనలు గుప్పించి.. అమాయకులను మోసగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీములు నడిపే కేటుగాళ్లలో.. చాలా మంది మంది విదేశాల్లోనే ఉండి ఈ పిరమిడ్ రాకెట్ నడుపుతుంటారు. భారీ లభాలతో పాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట.. ఏజెంట్ల ద్వారా అమాయకులకు వల వేస్తున్నారు.ఈ మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలన్నీ.. స్టాలిన్ సినిమా తరహాలోనే ఉంటాయ్. నువ్వో ముగ్గురికి సాయం చెయ్.. ఆ ముగ్గురిని మరో ముగ్గురి చొప్పున సాయం చేయమని చెప్పండి లాగే ఉంటుంది వ్యవహారం. ఇలా చైన్ సిస్టమ్ ద్వారా డబ్బులు కట్టించుకోవడం, పెద్ద మొత్తంలో జమ అయ్యాక జెండా పీకేయడం ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నదే! ఇప్పుడు.. ఈ-బైక్స్ పేరుతో ఏడీఎంఎస్ చేస్తున్నది కూడా ఇదే దందా. కొన్ని కంపెనీలు తమ దగ్గర ప్రొడక్ట్స్ కొని.. మార్కెట్‌లో సేల్ చేసుకోమని చెబుతాయ్. ఇంకొన్ని.. కచ్చితంగా ప్రతి నెలా తమ ఉత్పత్తుల్ని కొనాల్సిందే అంటాయ్. తర్వాత.. మిగతా వాళ్లని కూడా చేర్పించమని చెబుతాయ్. కానీ.. ఏడీఎంస్ అలా కాదు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్స్ చాలా డిఫరెంట్‌గా ఉంటాయ్. ఈ కంపెనీలు.. తమ డైట్ సప్లిమెంట్ల నుంచి క్లీనింగ్ ప్రొడక్ట్స్ వరకు ఏవైనా జనం భారీగా కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తాయ్. ఆ తర్వాత వీటిని సేల్ చేయడం ద్వారా ప్రజలు ఆదాయాన్ని సంపాదించే వీలుందని చెబుతాయి. నిజానికి ఇలాంటి కొన్ని స్కీమ్‌లలో భారీగా ఏజెంట్లను నియమించుకోవడం ద్వారా కంపెనీలు డబ్బులు సంపాదిస్తూ ఉంటాయ్. కింది స్థాయిలో జనం పెట్టే డబ్బు ద్వారానే.. పైస్థాయిలో ఉండేవారికి లాభాలు వస్తుంటాయ్.అయితే.. అతి తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెబితే.. కచ్చితంగా అది మోసమేనని గ్రహించాలి. లేకపోతే.. మిమ్మల్ని ఆ స్కామ్‌లోకి దించి.. మీ డబ్బులు కొల్లగొడతారు. అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. ఈ చైన్ మార్కెటింగ్‌లో.. ముందు చేరిన వారికే లాభాలు వస్తాయి. ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. అందువల్ల.. ఇలాంటి నెట్‌వర్క్‌ల్లో ఎవరూ చేరొద్దు. ఆ కంపెనీలు పెట్టే మీటింగ్‌లకు కూడా వెళ్లొద్దు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు పోలీసులు. పిరమిడ్ విధానంలో చేసే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్‌ల్లో.. మొదట జాయిన్ అయిన వారికే డబ్బులొస్తాయని చెబుతున్నారు. కొన్నాళ్ల తర్వాత.. చివరికి జాయిన్ అయినవారు పెద్ద ఎత్తున నష్టపోతారని హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు వారం స్కీములు, నెలవారీ లాటరీలు అంటూ మోసం చేసేవారు. మాయమాటలు చెప్పి డబ్బులు కట్టించుకునేవారు. తర్వాత.. పెద్ద మొత్తంలో జమవగానే ఆ సొమ్ముతో ఉడాయించేవారు. ఇప్పుడు.. రోజులు మారాయ్. టెక్నాలజీ పెరిగింది. అంతా హైలెవెల్ మార్కెటింగ్ మోసాల ట్రెండ్ నడుస్తోంది. తక్కువ పెట్టుబడి.. ఎక్కువ సంపాదన! కూర్చున్న చోటే.. కాసుల వర్షం! లాంటి ఏదో ఒక స్కీమ్ పేరుతో.. భారీ స్కామ్‌లకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు. అందువల్ల.. మల్టీ లెవెల్ మార్కెటింగ్ బిజినెస్‌ల జోలికి వెళ్లొద్దని నిపుణులు సూచిస్తున్నారుఇలా నిబంధనలకు విరుద్ధంగా నడిచే ఈ విధమైన స్కీమ్‌లకు వ్యతిరేకంగా ఎన్నో చట్టాలున్నాయ్. ప్రధానంగా.. సెమీ అర్బన్, రూరల్ ఏరియాల్లోని ప్రజల్ని ఆకర్షించి ఈ స్కీముల్లో జాయిన్ చేస్తున్నారు. హోటల్స్, ఫంక్షన్ హాల్స్‌లో మీటింగ్స్ ఏర్పాటు చేసి.. వీటి గురించి చెబుతుంటారు. ఇలాంటి స్కీముల్లో ఎవరూ చేరొద్దు. ఒకవేళ మీ దగ్గరలో ఇలాంటి మీటింగులు జరిగితే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

# రామ్ గోపాల్ వర్మకు మరోసారి సీఐడీ అధికారుల నోటీసులు

వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు సీఐడీ అధికారులు మరోసారి నోటీసులు పంపారు. 2019లో ఆయన తీసిన 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' మూవీపై అనకాపల్లి, మంగళగిరి, ఒంగోలులో కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని ఇవాళ సీఐడీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు.
అయితే, ఈ కేసులో ఇంతకుముందు జారీ అయిన నోటీసులపై ఆయన తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానంలో విచారణ దశలో ఉండగానే... ఆర్జీవీకి సీఐడీ నుంచి ఇప్పుడు మరోసారి నోటీసులు అందాయి. ఇక ఈ కేసుకు సంబంధించి వర్మకు గుంటూరు సీఐడీ అధికారులు గత నెల 10న నోటీసులు జారీ చేశారు. కానీ, ఆయన విచారణకు దుమ్మా కొట్టి, తన న్యాయవాదిని సీఐడీ ఆఫీస్‌కు పంపించారు. సినిమా పనులతో బిజీగా ఉన్నందున విచారణకు రాలేనని, తనకు 8 రోజుల గడువు కావాలని కోరారు. కానీ, ఈరోజు వర్మకు సీఐడీ అధికారులు మరోసారి నోటీసులు పంపించడం గమనార్హం.

**వర్మపై అసలు కేసు ఏంటంటే..!**

2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతో ఒక సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ చిత్రం టైటిల్ పై కొందరు తెలంగాన హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో 'అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు' అనే పేరుతో సినిమాను రిలీజ్ చేశారు. అయితే, యూట్యూబ్ లో మాత్రం 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతోనే విడుదల చేశారంటూ మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను కూడా తొలగించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా తీశారని చెప్పారు. దీంతో మంగళగిరిలోని సీఐడీ పోలీస్ స్టేషన్ లో గతేడాది నవంబర్ 29న కేసు నమోదయింది. ఈ క్రమంలో ఆర్జీవీకి సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో వర్మ విచారణకు హాజరు కావాల్సి ఉండగా... ఆయన దుమ్మా కొట్టి గడువు కోరారు.

# చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు

- మొదటి పేజీ తరువాయి

కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని చెప్పిన వారు ఈ నీరు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రంగనాయకసాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంట ఎండిపోతుందని తాను విజ్ఞప్తి చేయగా, తన విన్నపం మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని తెలిపారు.
గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. అధికారంలో ఎవరు ఉన్నా ప్రజలకు నష్టం చేయకూడదని హితవు పలికారు. కాళేశ్వరం అంతా బాగుందని, మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే ఒక బ్లాక్‌లో మాత్రమే పిల్లర్ కుంగిపోయిందని చెప్పారు. కానీ గోరంతను కొండంత చేసి బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోందని, ఇప్పటికైనా పెండింగులో ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలని సూచించారు.

# యుద్ధానికి సిద్ధమే.. ట్రంప్ తీరుపై చైనా రియాక్షన్

- మొదటి పేజీ తరువాయి

ఇదే విషయంపై అమెరికాలోని చైనా ఎంబసీ సంచలన పోస్టును షేర్ చేసింది. యుద్ధానికి మేం సిద్ధం అందులో రాసింది. ట్రంప్ నుంచి టారిఫ్ పెంపు ప్రకటన వచ్చిన వెంటనే చైనా ఎంబసీ ఈ మేసేజ్ ను పోస్ట్ చేసింది. మేం దేనిలో తక్కువ కాదు.. అమెరికా కోరుకుంటే మేం యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నామని కుండబద్దలు కొట్టింది. అమెరికా నిజంగా అక్రమ వలసల సమస్య, డ్రగ్స్ నియంత్రణ సమస్యను పరిష్కరించాలనుకుంటే నేరుగా చైనాతో సంప్రదించాలి.. అలా కాకుండా తారీఫ్ లను పెంచడం ఏంటీ.. యూఎస్ కోరుకుంటున్నది యుద్ధమే అయితే అది తారిఫ్ వార్ కావచ్చు..ట్రేడ్ వార్ కావచ్చు ఇంకేదైనా కావచ్చు..మేం చివరి వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని %శ%లో మేసేజ్ షేర్ చేసింది. మరోవైపు చైనా విదేశాంగ మంత్రి కూడా ట్రంప్ తీరుపై తీవ్రంగానే స్పందించారు. చైనా దిగుమతులపై తారీఫ్ లను పెంచేందుకు అమెరికా అక్రమ వలసల సమస్యను ట్రంప్ ఓ సాకుగా చూపిస్తున్నారని అన్నారు. దేశం హక్కులు, ప్రయోజనాలను రక్షించుకునేందుకు మేం తీసుకుంటున్న నిర్ణయాలు సరైనవే అని చెప్పారు. ఫెంటానిల్ సంక్షోభం పరిష్కారానికి మానవత్వం, అమెరికా ప్రజల పట్ల సద్భావనతో యూఎస్ కు సహాయం చేసేందుకు మేం చర్యలు చేపట్టాం.. దానిని గుర్తిం చకుండా చైనాపై నిందలు మోపడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలు పెంచుతూ చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు, బ్లాక్ మెయిల్ చేసేందుకు యత్నిస్తోందని అన్నా రు. యూఎస్ కు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు.. ఇలా అయితే యూఎస్ సమస్య పరిష్కారం కాదు.. ఇరు దేశాల మధ్య కౌంటర్ నార్కోటిక్ సహకారం దెబ్బతింటుందని అన్నారు. ట్రంప్ అధికారం చేపట్టాక చైనాపై సుంకాల యుద్ధం మొదలు పెట్టారు. చైనా వస్తువులపై ఇప్పటికే ఉన్న 10 శాతం కంటే అదనంగా మరో 10 శాతం సుంకాలను ట్రంప్ ప్రభుత్వం విధించింది. కెనడా ,మెక్సికోలతో పాటు చైనాలో కూడా కొత్త టారిఫ్‌లు ప్రారంభమయ్యాయి.అయితే చైనా కూడా అమెరికాకు ధీటుగా దిగుమతి సుంకాలు పెంచేసింది.అమెరికానుంచి చైనాకు ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెం చింది. సోయాబీన్స్, మొక్కజొన్న నుంచిపాల ఉత్పత్తులు, గొడ్డు మాంసం వరకు వ్యవసాయ ఉత్పత్తులపై 10 శాతం,15 శాతం మధ్య అదనపు సుంకాలను విధిం చనున్నట్లు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ట్రంప్ తారీఫ్ ప్రకటనలపై చైనా సీరియస్ గానే తీసుకుంది.. అమెరికా యుద్దానికి సిద్ధమవుతోందని ఆరోపిస్తోంది.. అదే గనక జరిగితే మేం కూడా యుద్దానికి సిద్ధం అని ప్రకటించింది. ఇందులో భాగంగా బుధవారం (మార్చి5) అమెరికాలోని చైనా ఎంబసీ సంచలన పోస్టును షేర్ చేసింది. మేం దేనిలో తక్కువ కాదు.. అమెరికా కోరుకుంటే మేం యుద్ధానికైనా సిద్దంగా ఉన్నామని కుండబద్దలు కొట్టింది.

# అమెరికాకు కెనడా వార్నింగ్

- మొదటి పేజీ తరువాయి

100 మిలియన్ డాలర్ల డీల్ ను రద్దు చేస్తున్నట్టు ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ప్రకటించారు.తాము ఆర్థికంగా దెబ్బతినేలా చేస్తామంటే చూస్తూ కూర్చోబోమని డగ్ ఫోర్డ్ అన్నారు. ఒంటారియోను ధ్వంసం చేస్తామంటే చూస్తూ కూర్చోనని... చిరునవ్వుతో చేయాల్సిందంతా చేస్తానని చెప్పారు. ఒంటారియాతో స్టార్ లింక్ కు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దుచేయడం పూర్తయిందని తెలిపారు. తమ స్టోర్ల నుంచి అమెరికా ఆల్కహాల్ ను తొలగించాలని యోచిస్తున్నామని చెప్పారు. స్టార్ లింక్ డీల్ కింద తొలుత 15 వేల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు ఇంటర్నెట్ సదుపాయం అందించాల్సి ఉంది.
చిరకాల మిత్ర దేశమైన కెనడాపై ట్రంప్ సుంకాలు ఎందుకు విధిస్తున్నారని డగ్ ఫోర్డ్ ప్రశ్నించారు. అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే వెళుతున్నాయని, వారు తమ ఇంధనంపై ఆధారపడి ఉన్నారని, వాళ్లు కూడా నొప్పి అనుభవించాలని అన్నారు. సన్నిహిత మిత్రులు, పొరుగు వారిపై ట్రంప్ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. కెనడాపై సుంకం విధించడం అంటే అమెరికన్లపై పన్ను విధించడం కిందకే వస్తుందని అన్నారు.

# కేదార్‌నాథ్ రోప్‌వేకి కేంద్ర కేబినెట్ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

ఆమోదం తెలిపిందని ఆయన చెప్పారు.
జాతీయ రోప్‌వేస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ -పర్వతమాల పరియోజన కింద ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకు 12.9 కి.మీ పొడవైన రోప్‌వే ప్రాజెక్ట్ అభివృద్ధికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం కేంద్రం రూ.4,081 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సోన్ మార్గ్ కేదార్ నాథ్ రోప్ వే ప్రాజెక్ట్ పూర్తి అయితే.. కేదార్ నాథ్ చేరుకునేందుకు సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సోన్ మార్గ్ నుంచి కేదార్ నాథ్ వెళ్లడానికి 8 నుంచి 9 గంటల సమయం పడుతుండగా.. అదే ఈ రోప్ వే ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే కేవలం 36 నిమిషాల్లో కేదార్ నాథ్ చేరుకోవచ్చని తెలిపారు.
ఆస్ట్రియా, ఫ్రాన్స్ నిపుణుల సహాయంతో ఈ ప్రాజెక్ట్ కంప్లీట్ చేస్తామన్నారు. అలాగే.. హేమకుండ్ సాహిబ్ రోప్ వే ప్రాజెక్టు కూడా కేంద్రం ఆమోద ముద్ర వేసిందని చెప్పారు అశ్వినీ వైష్ణవ్. 12.4 కి.మీ. పొడవైన ఈ రోప్ వే ప్రాజెక్టు హేమకుండ్ సాహిబ్‌ను గోవింద్ ఘాట్‌తో కలుపుతుందని.. ఈ ప్రాజెక్టుకు రూ.2,730.13 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జాతీయ రోప్‌వేస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ - పర్వతమాల పరియోజనలో భాగంగా ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి చేపట్టామని అన్నారు.

# జగన్ ను క్షమించి వదిలేస్తున్నాం.... అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన స్పీకర్

- మొదటి పేజీ తరువాయి

కనీసం 18 మంది ఎమ్మెల్యేలు ఉంటే తప్ప ప్రతిపక్ష హోదా రాదని చట్టం చెబుతోందని అయ్యన్నపాత్రుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. సభాపతికి దురుద్దేశాలు ఆపాదించడం అంటే సభా నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేశారు. జగన్ అన్నీ తెలిసే అబద్ధాలు ఆడుతున్నారని, ఆయనను క్షమించి వదిలేస్తున్నామని తెలిపారు. జగన్ మాటలను ప్రేలాపనలుగా భావిస్తున్నామని అన్నారు.

# పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయట అని మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదు అన్నది ప్రజలే నిర్ణయించారు... ఈ విషయం జగన్ కు ఎందుకు అర్థం కావట్లేదు? అని లోకేశ్ ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి జగన్ సీఎంను కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించడంలేదు అని వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఎందుకు వచ్చాయో జగన్ ఓసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ప్రకటించిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఆయన పేరును జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారికంగా ప్రకటించారు. తద్వారా నాగబాబు రాజ్యసభకు వెళతారని, కార్పొరేషన్ ఛైర్మన్ అవుతారని జరుగుతున్న ప్రచారానికి జనసేన ముగింపు పలికింది. నాగబాబు పేరును మంత్రిగా గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. కూటమికి అసెంబ్లీలో ఫుల్ మెజార్టీ ఉండటంతో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలను కూటమి గెలుచుకునే అవకాశాలు ఉన్నాయి.

# ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?

- మొదటి పేజీ తరువాయి

అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

# 'అన్నదాత సుఖీభవ' పథకంపై కీలక ప్రకటన చేసిన అచ్చెన్నాయుడు

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందని చెప్పారు. వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. భూసార పరీక్షలు లేవు, వ్యవసాయ యంత్రాలు లేవు, పంటల బీమా చెల్లింపులు లేవని దుయ్యబట్టారు. తాము రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. శాసనమండలిలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మరో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ అవినీతి జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించడానికి ఒక ఇండిపెండెంట్ కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

## ఢిల్లీలో అమిత్ షా, నిర్మలా సీతారామన్ లను కలిసిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

పోలవరం తదితర అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు సీఎం రమేశ్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎంపీ స్థానాల పునర్విభజనపై హీరో విజయ్ ఆందోళన

**పెన్ పవర్ డెస్క్:** లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వానికి, పలు రాష్ట్రాల్లోని పార్టీలకు మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఇదే అంశంపై తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ స్పందిస్తూ.... పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ లో ప్రాతినిధ్యం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు. జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన చేస్తే... పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని విజయ్ అన్నారు. దీన్ని ఎంతమాత్రం అంగీకరించబోమని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ గత 50 ఏళ్లుగా జనాభా పెరుగుదలను నియంత్రించాయని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ స్థానాలు తగ్గినా... యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో స్థానాలు పెరిగినా సహించేది లేదని హెచ్చరించారు. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతామని చెప్పారు.



## మన్యం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ కార్యదర్శి గా రెడ్డి సురేష్ నియామకం..

**కురుపాం, పెన్ పవర్, మార్చి - 5**
మన్యం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ ల కార్యదర్శి గా జియ్యమ్మవలస మండంలం రామభద్రపురం పి హెచ్ సి లో విధులు నిర్వహిస్తున్న రెడ్డి సురేష్ ను కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కే.వి. వెంకట రమణ, మన్యం జిల్లా అధ్యక్షులు జి.వి ఆర్.కిషోర్ రెడ్డి సురేష్ కు అభినందనలు తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

## అసెంబ్లీలో భీమిలి ఎమ్మెల్యే గంటా గళం

- భోగాపురం- విశాఖ మధ్య సమాంతరంగా
- పనులు చేపట్టకపోతే ట్రాఫిక్ నరకప్రాయమే





**భీమిలి, పెన్ పవర్, మార్చి 5 :**భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పో ర్టు అందుబాటులోకి వచ్చే నాటికి రోడ్లు,ఫ్ల యి ఓవర్లు వంటి మౌలిక సౌకర్యాలను సమాంతరం గా అందుబాటులోకి తీసుకు రావాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధ వారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ పీక్ అవర్స్ లో హనుమంతవాక జంక్షన్, మధురవా డ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నిత్యం ప్రజల కు నరకప్రాయంగా మారుతోందని ఆందోళన వ్య క్తం చేశారు. అనుకున్న సమయానికంటే ముం దుగానే భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి కాను న్న నేపథ్యంలో 15 ఫ్లయి ఓవర్లు, రోడ్ల విస్తరణ, కనెక్టింగ్ రోడ్లు సహా బీచ్ వెంబడి ఎలివేటెడ్ ఎక్స్ ప్రెస్ కారిడార్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. విశాఖకు అత్యావ శ్యకమైన మెట్రో కు బడ్జెట్ లో నిధులు కేటా యించలేదన్నారు. మెట్రోతో పాటు రోడ్లు, ఫ్లయి ఓవర్ల వంటి ప్రతిపాదనలకు అవసరమైన భూ సేకరణ, వాటిని ఎప్పుడు మొదలు పెట్టి, ఎప్ప టికి పూర్తి చేస్తారు తదితర అంశాలపై సంబం ధిత శాఖల అధికారులతో అత్యవసర సమా వేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ మంత్రి పి.నారాయణను కోరారు. ఉత్తరాంధ్ర కు గ్రోత్ ఇంజన్ గా నిలిచే భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి విశాఖకు సమాంతర మౌలిక సౌకర్యాల కల్పన పనులు తక్షణమే ప్రారంభించకపోతే ట్రాఫిక్ సమస్యలు మరింత క్లిష్టంగా మారిపో తాయని తెలిపారు.

# ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 05 :**విశాఖ జిల్లాలో మార్చి 5, 6 వ తేదీల్లో లో జరగ బోయే రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు పటి ష్ట ఏర్పాట్లు చేయాలని అధికా రులను జిల్లా కలె క్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసా ద్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, పర్యటన ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వ య కమిటీ సమావేశంలో కలెక్ట ర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 5 వ తేదీ రాత్రికి ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నగరానికి చేరుకుంటారని, మరుసటి రోజు 6వ తేదీన గీతం యూనివర్శిటీ లో జరిగే పుస్తక ప్రా రంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని కావున సంబంధిత ఏర్పాట్లు చే యాలని అధికారులను ఆదేశించారు.శాంతి భద్రతలు సెక్యూరిటీ పర మైన అంశాల్లో పోలీ సు శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత చర్యలు చేపట్టా లని, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ప్రయాణించే దారిలో రోడ్లపై బ్యాన ర్లు, విద్యుత్ తీగలు, పోస్టర్లు తొలగించాలని జీవీఎంసీ, విద్యుత్ శాఖ అధి కారులను ఆదే శించారు. విశాఖ ఎయిర్ పోర్టు వద్ద స్వాగతం, వీడ్కోలుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ చేసు కోవాలని విశాఖపట్టణం ఆర్డీవోకు సూచించారు. ఆయా శాఖల అధికారులకు అప్పగించిన బా ధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చా రు.సమావేశంలో డీసీపీ అజిత, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, డిప్యూటీ కలె క్టర్ సత్తిబాబు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్య టన షెడ్యూల్.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 5 వ తేదీ అనగా బుధవారం రాత్రి 9.30 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి 11.45కి విశాఖపట్టణం అంతర్జాతీయ విమానా శ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా నగరంలోని ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. 6వ తేదీ గురువారం ఉదయం 10.15 గంటలకు ఎన్టీఆర్ భవన్ వద్ద బయలుదేరి గీతం యూని వర్శిటీకి 10.30కి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు అక్కడ జరిగే పుస్తక ప్రారంభో త్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ నుంచి నేరుగా విశాఖప ట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. తర్వాత ఢిల్లీ వెళతారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పర్యటన ఇలా.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారా మన్ బుధవారం రాత్రి 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకుంటారు. రాత్రికి స్థానిక నోవోటెల్ హోటల్లో బస చేస్తారు. గురువారం ఉదయం గీతం యూ నివర్శిటీలో జరిగే పుస్తక ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పాల్గొంటారు. తర్వాత బడ్జెట్ అంశాలపై నోవాటెల్ హోటల్లో మధ్యాహ్నం నిర్వహించే సదస్సులో కీలకమైన అధికారులు, పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో భేటీ అవుతారు. బడ్జెట్ కు సంబంధించిన వివిధ అంశాలపై చర్చిస్తారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జరిగే కాన్ఫ రెన్స్లో పాల్గొంటారు.

## శోభాయమానంగా మహిళా దినోత్సవం..






రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 5 :** రాష్ట్రంలో శోభాయమానంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా అధికారులను ఆదేశించారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో బుధవారం విజయవాడ నుంచి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు ఆమె దిశా నిర్ధేశం చేసారు. ఈ వేడుకలకు మహిళా మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారంతో ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న రక్షణ, భద్రత, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వేదిక వద్ద వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటుచేయాలని, వివిధ రంగాల్లో రాణించిన మహిళలను గుర్తించి, వారిని సత్కరించాలని తెలిపారు. మహిళా లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు, బ్యాంకు లింకేజీల చెక్కులు, ఉపకరణాలను పంపిణీ చేయాలని సూచించారు. వేదిక శోభాయమానంగా ఉండాలని, ఉత్సవాన్ని తలపించేలా కనిపించాలని అన్నారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి వివరించారు.

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వీలుగా వేదికను సిద్ధం చేయాలని అన్నారు. ఆహ్వాన పత్రికలను ముద్రించి మంత్రులు, ప్రజాప్రతినిధులను, అధికారులను ఆహ్వానించాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ముందస్తు సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. మహిళా పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన నారీమణులకు సత్కారం చేయాలని అన్నారు. వేదిక వద్ద వివిధ రకాల స్టాళ్లతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ తిలకించేలా డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వేదికపై బ్యాక్ డ్రాప్ అందంగా ఉండాలని, మహిళా లబ్ధిదారులను గుర్తించి వారికి రుణాలు, బ్యాంకు లింకేజీలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో విద్యార్థులు, మహిళల కొరకు చేపడుతున్న కార్యక్రమాలను అందరికి వివరించాలని, ముఖ్యంగా అనీమియా నివారణ కొరకు జిల్లాలో చేపడుతున్న సప్లిమెంటరీ న్యూట్రీ కిట్లు పంపిణీ, గర్భిణీలపై కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధ, విద్యా, వైద్య, నైపుణ్య రంగంలో మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను అందరికి అర్థమయ్యేలా తెలియ జేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి.కనకదుర్గ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు పథక సంచాలకులు సుధారాణి, వై.సత్యంనాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ యం.వి.కరుణాకర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారి డా.టి జగన్మోహన రావు, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోన్ 5లో ప్లానింగ్ సెక్రెటరీ ప్రసన్న చేతివాటం!

- తీసుకున్న ప్లానకు వ్యతిరేక నిర్మాణాలకు ప్రోత్సాహం!
- బిల్డింగ్ ప్లాన్లకు త్రిలోతకాలిచ్చిన సెక్రెటరీ!
- జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న వైనం!
- నోటీసులతో కాలయాపన చేతులు దులుపుకుంటున్నారు!
- చోద్యం చూస్తున్న డిసిపి, ఏసీపీ. టీపీఓ!
- ప్లానింగ్ సెక్రటరీలపై చర్యలకు డిమాండ్ చేస్తున్న స్థానికులు!






**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 5 :** జోన్ 5, జ్ఞానాపురం, జోనల్ కార్యాలయం పరిధిలో టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలకు సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీలు సహకరిస్తూ..అందినకాడికి దండుకుంటూ..టౌన్ ప్లానింగ్ అనుమతులకు వ్యతిరేక నిర్మాణాలు, అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తూ..అక్రమ సంపాదన వెనకేసుకుంటున్నారు. నిబంధనలకు విరూద్ధం కడుతున్న కట్టడాలు జోన్లో రోజు రోజుకి తారాస్థాయికి చేరుకుంటున్నాయి. టౌన్ప్లాన్ అనుమతులు లేకుండా అక్రమ అంతస్తులు నిర్మిస్తున్న వారి నుంచి అందినంత దోచుకోవడం అలవాటుగా మారిందనే ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణాలపై ప్రశ్నించే వారికి తనకు వాటికి సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. జ్ఞానాపురం, జోనల్ కార్యాలయం పరిధిలో ప్లానింగ్ అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా అదనపు అంతస్తులకు సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీలు అందిస్తూ..జీవీఎంసీ ఆదాయానికి వెళ్ళవలసిన లక్షల రూపాయలు తన ఖాతాలో వేసుకుంటున్నట్లు స్థానికుల విశ్వసనీయ సమాచారం. ఈ బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా సదర నిర్మాణదారులతకు వత్తాసు పలుకుతున్నారు.

జీవీఎంసీ 52వ వార్డు, ఎన్ఏడి కొత్త రోడ్డు కోడలి నుండి కరాస వైపు వెళ్లే మార్గంలో శాంతినగర్ ఏరియాలో నిర్మిస్తున్న బిల్డింగ్లకు పూర్తి నిబంధనలకు వ్యతిరేకంగా సెట్ బ్యాక్లు లేకుండా అదనపు అక్రమ అంతస్తులు దగ్గరుండి కట్టించేస్తున్నారు. అదనపంతస్తులు నిబంధనలకు విరుద్ధమని తెలిసినా.. భవన యజమాని నుంచి తాయిలాలు తీసుకొని కట్టిస్తున్నారు. అందు వలనే నిర్మాణాలు చక చక జరుగు తున్నాయని, పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ జోన్లో అక్రమ కట్టడాల గురించి కొత్తగా చెప్పే అవసరం లేదు, ఎటు చూసినా అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగుతూనే ఉంటాయి. అనధికారిక కట్టడాలను కట్టడి చేయాల్సిన టౌన్ ప్లానింగ్ ఏసిపి, టీపిఓ, టిపిఎస్ మౌనం వహించి, కేవలం కలెక్షన్ కే పరిమితం అవుతున్నారని, అందువల్లనే జోన్లో అక్రమంగా అదనపు అంతస్తులు వెలుస్తున్న నిర్మాణాలపై ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాధుడు లేడు. పనికిమాలిన కారణంగా చూపుతూ అక్రమ కట్టడాల నుంచి లంచాల మాత్రం తీసుకోవడంలో ముందంజలో ఉన్నారని తెలుస్తుంది. సిసిపి, డిసిపి, కింద స్థాయి సిబ్బందిచ్చే లంచాలకు అలవాటు పడి, అదనపంతస్తులు, గ్రూప్ హౌస్ మాదిరి నిబంధనలకు వ్యతిరేక నిర్మాణాలకు ప్రోత్సహించి, జీవీఎంసీ ఖజానా భారీగా గండి కొట్టిన వాళ్ల పై చర్యలు తీసుకోకుండా తన బాధ్యతలను విస్మరించడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సచివాలయం ప్లానింగ్ సెక్రటరీపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అక్రమ కట్టడాల ద్వారా భారీ ఆదాయాన్ని వెనకేసుకోవడంలో టౌన్ప్లానింగ్ అధికారులే నిదర్శంగా నిలుస్తున్నారు. ప్లానింగ్ అనుమతులు లేకుండా అక్రమముగా అదనపు అంతస్తులు ఉన్నప్పటికీ కూల్చివేతల్లో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో.. టౌన్ ప్లానింగ్ అధికారులే చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ఏద్కెనా బిల్డింగ్ విషయంలో సీరియస్ అయితే తనకేమీ సంబంధం లేదని తప్పించుకునేందుకు ప్లానింగ్ ముందుగా బిల్డింగ్లకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్లానింగ్ సెక్రెటరీ పట్ల సానుకూలంగా వ్యవహరించడం వెనుక ఏసిపి, టిపిఓ పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం ఈ భవనాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన అడుగు ముందుకు వేయకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుతుంది. దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, జోన్లో టౌన్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై దృష్టి సారించాలని, అదేవిధంగా అనుమతులు లేకుండా అదనపు అంతస్తు నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్న సచివాలయం ప్లానింగ్ సెక్రెటరీ ప్రసన్నపై దర్యాప్తు చేయించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..!!

# స్పందించిన అడ్వకేట్ కమిషన్ !

- వి.జే.ఎఫ్. ఎన్నికల కేసు త్రిసభ్య కమిటీ
- విధి నిర్వహణ జాప్యముపై ప్రత్యేక దృష్టి
- సారించనున్నట్లు జిల్లా న్యాయమూర్తి వెల్లడి!.
- ఎన్నికలు కేసు జాప్యము పై నిలదీసిన వి.జే. ఎఫ్. పూర్వకార్యవర్గకమిటీ న్యాయవాది రాంజీ
- తదుపరి వాయిదాకు అందరూ హాజరు కావల సిందే! న్యాయమూర్తి ఆదేశం !

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 05** :వైజాగ్ జర్నలిస్టుల ఫోరం(వి.జే.ఎఫ్.) సభ్యులం దరికీ నమస్కార మన వైజాగ్ జర్నలిస్టుల ఫోరము సభ్యత్వంనకు ఎన్నికలకు సంబంధిం చిన వాయిదా విషయమై ఆసక్తికరమైన సంఘ టన జరిగింది బుధవారం యధావిధిగా వి.జే. ఎఫ్.కు సంబంధించిన కేసు విచారణ ప్రారంభం కాగానే, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ సభ్యత్వ నమోదు విషయమై ప్రశ్నించా రు. అయితే ఫిర్యాదు దారులు, వారికి సంబం ధించిన న్యాయవాదులు , అడ్వకేట్ కమిషన్ గా నియమింపబడ్డ న్యాయవాది గైర్హాజరయ్యారు, దీంతో న్యాయమూర్తి మాట్లాడుతూ, అడ్వకేట్ కమిషన్ కు నోటీసు ఇచ్చి.మధ్యాహ్నము 2 గంటలకు హాజరు కావలసిందిగా ఆదేశించారు. దీంతో పూర్వ కార్య వర్గం కమిటీ న్యాయవాది రాంజీ తన వాదన వినిపిస్తూ, నోటీసు ఇవ్వా ల్సింది తాము కాదని, ఇంతవరకు ఈ కేసు విషయమై కమిటీగా ఏర్పడిన సభ్యులు కానీ, అడ్వకేట్ కమిషన్ గా నియమింపబడ్డ న్యాయ వాది గాని పట్టించుకోవడంలేదని, తమరే ఆదే శించాలని రాంజీ కోరారు.దీనితో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గిరిధర్ మాట్లాడుతూ, కోర్ట్ ఆదేశ ము ప్రకారము మీరే, వాట్సాప్ ద్వారా అడ్వకేట్ కమిషన్ గా ఏర్పడిన న్యాయవాదికి మెసేజ్ పెట్టవలసిందిగా రాంజీ ని ఆదేశించారు.దీంతో పూర్వ కార్యవర్గం న్యాయవాది రాంజీ వెంటనే న్యాయవాది సునీల్ కు మెసేజ్ ద్వారా సమాచా రం అందించారు.స్పందించిన అడ్వ కేట్ కమిష న్ రాంజీ సమాచారం మేరకు వెంటనే అడ్వకేట్ కమిషన్ మీసాల సునీల్ కోర్ట్ కు హాజరై సభ్య త్వం కోసం నియమించబడ్డ ముగ్గురు సభ్య లు అందుబాటు లో లేకపోవడం వల్ల ఈ ప్రక్రియ లో జాప్యము జరిగింది అని న్యాయమూర్తి ద్రు ష్టి కి తీసుకువచ్చారు.సభ్యత్వ విషయం లో జరిగిన జాప్యము అందుకు తగిన కారణాలు ను కోర్టుకు లిఖిత పూర్వకముగా అందచేయండి అని న్యాయమూర్తి సునీల్ ను ఆదేశించారు..

బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఈ కేసుల విచారణ తిరిగి.ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎదుట హాజరైన పూర్వ కార్యవర్గ కమిటీ న్యాయవాది రాంజీ తన వాదనలు వినిపిస్తూ, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఎన్నికల కేసు విషయమై, జర్నలిస్ట్ వర్గాల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయని , ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ, సభ్యత్వం నమోదు విషయ మై కనీసం ఎటువంటి పురోగతి లేదని, ముగ్గు రు కమిటి సభ్యులు సమన్వయ లోపము, ఏక పక్ష నిర్ణయం లపై తాము నోటీసులు ఇచ్చినా ఇంత వరకు వాటికీ సమాధానం ఇవ్వలేదని అలాగే న్యాయమూర్తి పలు మార్లు ఆదేశాలు ఇచ్చిన జాబితాలు వెల్లడించకపోవడం, అభ్యం తరాలు ఆహ్వానించకపోవడం పట్ల లిఖిత పూర్వకముగా కోరిన స్పందన లేదని త్రిసభ్య కమిటీ, అడ్వ కేట్ కమిషన్ సునీల్ పట్టించుకో వడం లేదని న్యాయమూర్తి కి రాంజీ వివరించా రు.నూతన కార్యవర్గ ఎన్నికల విషయంమైఎ టువంటి పురోగతి లేదని, అన్ని వర్గాల్లో బహి ర్గంగా విమర్శలు వినిపిస్తున్నాయని వెల్లడిం చారు. అంతేగాక సభ్యత్వ నమోదునకు సం బంధించి, అడ్వకేట్ కమిషన్ తో పాటు, ముగ్గు రు జర్నలిస్టులను కూడా నియమించడం జరి గిందని, వారందరు సమస్యనూ తప్పు దోవ పట్టించారని, న్యాయమూర్తికి తెలియజేశారు. జర్నలిస్టుల తరఫున నియమింపబడ్డ ముగ్గురు కమిటీలో ఇప్పటికే ఒక సభ్యుడు విదేశాలకు వెళ్లారని , మిగతా ఇద్దరు సభ్యులు వాయిదా కు హాజరవు తున్నప్పటికీ, అడ్వకేట్ కమిషన్ గా నియమింపబడ్డ న్యాయవాది ప్రతి వాయిదా కు గైర్ హాజరు అవుతున్నట్లు దీని వల్ల మెజా రిటీ జర్నలిస్ట్ సభ్యులు కు పలు సంక్షేమ కార్యక్ర మం లు స్తంభించి పోతున్నాయని వారంతా తీవ్రంగా అసంతృప్తి వ్యక్తము చేస్తున్నట్లు రాంజీ న్యాయమూర్తి దృష్టికి తీసుకు వచ్చారు.. దీం తోజిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడు తూ, మార్చ్ 27 నకు కేసు వాయిదా వేస్తున్నా నని, ఆరోజు తప్పనిసరిగా అడ్వ కేట్ కమిషన్, కమి టీ సభ్యులు హాజరు కావాల్సిందేనని ఆదేశిం చారు.



## గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ ఉచిత శిక్షణలు

- సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరణ
- ఐ.టి.డి.ఏ ఇన్చార్జి పి.ఓ,జె.సి డా.ఎం.జె.అభిషేక్ గౌడ



**పాడేరు,పెన్ పవర్ మార్చి 05.**అల్లూరి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతకు సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐ.టి.డి.ఏ ఇన్చార్జి పి.ఓ,జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 100 మంది గిరిజన యువతకు వేపగుంట యూత్ శిక్షణా కేంద్రంలో శిక్షణ అందిస్తామన్నారు.ఈ నెల 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఐ.టి.డి.ఏ కార్యాలయంలో దరఖాస్తులు పంపిణీచేసి స్వీకరిస్తమన్నారు.13వ తేదీన దరఖాస్తులు స్వీకరణ గడువు ముగిస్తుందన్నారు 14,15 35 హాలుటికెట్లు జారీ చేస్తారన్నారు.16 వతేదీన దరఖాస్తు చేసిన అభ్యర్థులకు మొదటి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందన్నారు.మొదటి స్ర్కీనింగ్ టెస్టులో అర్హత సాధించిన అభ్యర్థులకు 20వ తేదీ నుండి 22 వరకు రెండవ స్క్రీనింగ్ టెస్టుకు హాలు టికెట్లు జారీ చేస్తారని పేర్కొన్నారు.పాడేరు ఐ.టి.డి.ఏ పరిధిలోని డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ గిరిజన యువతకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొత్తూరు ఉప సర్పంచును పరామర్శించిన మాజీ మంత్రి కిడారీ శ్రావణ్ కుమార్



**హుకుంపేట,పెన్ పవర్ మార్చి 05.**అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ కొత్తూరు ఉప సర్పంచ్ గాలి నర్సింహ మూర్తి కి అనారోగ్యంతో బాధపడుతిన్నారని తెలుసుకున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ కొత్తూరు గ్రామానికి వెళ్లి ఉప సర్పంచ్ ను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇన్చార్జిలు నిర్మల జోగులు యూనిట్ ఇంచార్జిలు సుందరరావు లక్ష్మణ్ హరి దోన్ను టీడీపీ నాయకులు వీరమల్లు శివ మహేష్ రవీంద్ర ప్రసాద్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగా లి ఎం.పీ.భరత్






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 5.** :ప్రతి మహిళ యువ పారిశ్రామికవేత్తగా ఎదగాల ని అప్పుడే సమాజం ప్రగతి వైపు పరుగులు తీ స్తుంది అని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం. భరత్ అన్నారు.బుధవారం స్థానిక గాజువాక ఆటోనగర్ గ్రీన్ సిటీ సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిం చిన మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యా%శీ%పును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ మహిళ లు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆ దిశ గా ప్రయత్నాలు చేయాలని సూచించారు. వచ్చి న అవకాశాన్ని అందిపుచ్చుకుని భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.మహిళలు ఆర్థిక%శీ%గా రాణించేందుకు కావాల్సిన సహకా రాన్ని ప్రభుత్వాలు అందించేందుకు సిద్ధమవు తున్నాయని చెప్పారు.రుణాల మంజూరు వి షయంలో యూనియన్ బ్యాంక్ తీసుకుంటు న్న చొరవ అభినందనీయమని కొనియాడారు. బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) బిజూ వాసుదేవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశ్రా మికవేత్తలుగా ఎదిగేందుకు బ్యాంక్ నుంచి ప్రో త్సాహం అందిస్తున్నామన్నారు. ఇటీవల కాలం లో విశాఖలో నారీశక్తి బ్రాంచ్ ను ప్రారంభించి నట్టు తెలిపారు.బ్యాంకు ద్వారా తీసుకున్న రు ణాలతో ఆర్థికాభివృద్ధి చెంది సకాలంలో బ్యాం కుకు చెల్లించాల్సిన రుణాలను చెల్లించాల ని సూచించారు.అనంతరం పలువురు మహిళల కు కొత్తగా రుణాలకు సంబంధించి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు షాలిని మీనన్,వి ఆదిశేషులు,రీజినల్ హెడ్ ఆర్ నరసింహ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన మహిళల తో సమావేశ మందిరం కిక్కిరిసిపోయింది.

## మృత్యు రూపంలో హడలెత్తిస్తున్న పాడేరు జి.మాడుగుల రోడ్డు మార్గం





- నిత్యం అదే మార్గంలో తిరిగిన పట్టించుకోని ఉన్నతాధికారులు
- వరుస ప్రమాదాల పై
- హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యం తగదు
- కాంట్రాక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని దుమ్ము,ధూళి నివారించాలి.
- జిల్లా కలెక్టర్ ఈ రోడ్డు కాంట్రాక్టర్ల పై చర్య తీసుకోవాలి
- ఆదివాసీ గిరిజన సంఘం
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ
- పి.అప్పల నరస డిమాండ్ చేశారు

**పాడేరు,పెన్ పవర్ మార్చి 05.**అల్లూరి జిల్లా పాడేరు నుండి జి.మాడుగుల లంబసింగి (న్.హెచ్ 516 ఇ) హైవే రోడ్డు పనులు లో దుమ్ము ధూళి పొగతో ద్విచక్ర వాహనా చోదకులు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు రోడ్డు పక్కన ఉన్న గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. శ్వాస కోశ రోగులు,వృదులు,గర్భిణీలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు.కొన్ని సందర్భాల్లో ద్విచక్ర వాహనాలు పై ప్రయాణించే సమయంలో యాక్సిడెంట్ రూపంలో ప్రాణాలు పోయేంతగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నా వాహన చోదకులు.ఒకవైపు అధిక దుమ్ము లేవడం వల్ల ద్విచక్ర వాహనదారులు రోడ్డు కనిపించక నిత్యం చాలా ప్రమాదాలకు గురవుతున్నారు

ఈ రోడ్ మార్గం లో చింతపల్లి,జి.మాడుగుల మండలం లో ఉన్నత అధికార్లు నిత్య ప్రయాణం సాగిస్తున్నారు.కానీ జోక్యం చేసుకుని నివారించే చర్యలు తీసుకోవడం లేదు.ప్రయాణికులకు రోడ్డు పక్కన ఉన్న గ్రామాలకు రాకపోకలు జరుగుతున్న వాహన దారులకు



ఎటువంటి ఆటంకాలు కలగకుండా కనీసం రోడ్లకు నీళ్లు తడిపితే దుమ్ము లెగకుండా ఉండే చర్యలు కూడా అరకొరగా ఉంది. గ్రామాల్లో ప్రజలు సంత కార్యక్రమాలకు,ఆసుపత్రికి, ఇతర వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రోడ్ మార్గం లో ప్రయనంకు సహకారం అందించాలని అధికారాలకు కోరారు.జాతీయ రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారాలకు కోరారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే తీవ్రమైన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఈనెల ఎనిమదవ తేదీ నుండి పైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభం కానున్న టైలరింగ్ శిక్షణలు

**8న ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**జేసి డా.అభిషేక్ గౌడ**

**పాడేరు,పెన్ పవర్ మార్చి 05.**అల్లూరి జిల్లా లో ఈ నెల ఎనిమిదవ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా.ఎం.జే అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నియోజకవర్గం ఫరిధిలో ప్రతి ఐ.టి.డి.ఎ లో అదేవిధంగా మండల స్థాయిలో కూడా నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రధాన కేంద్రంలో కనీసం మూడు వేల మందితో సమావేశం ఏర్పాటు చేయాలని,వివిధ రంగాలలో నిష్ణాతులను,ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారిని సత్కరించాలని సూచించారు.వివిధ పథకాల లబ్ధిని అందజేసేందుకు లబ్దిదారులను గుర్తించి వారికి బ్యాంక్ లింకేజ్,రుణాల మంజూరు ఉత్తర్వులు, చెక్కులు అందజేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కార్యక్రమం ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలన్నారు.మండల స్థాయిలో ఎంపిడిఓలు మండల సమావేశ మందిరాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున మహిళలను భాగస్వామ్యం చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులను,మహిళా ప్రజా ప్రతినిధులను,వివిధ రంగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళలు,ఎస్ హెచ్ జి మహిళలు,ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో పని చేస్తున్న మహిళలు మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని,వారి విజయగాధలు వినిపించి అందర్నీ చైతన్య పరిచి మహిళా సాధికారత వైపు ప్రోత్సహించాలని జేసి కోరారు.

ముందుగా అమరావతి నుండి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖా మాత్యులు గుమ్మడి సంధ్యా రాణి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ,మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని,మహిళా రక్షణ,భద్రత,సంక్షేమ, అభివృద్ధి కార్యకరమాలను వారికి తెలియజేయాలని,గత ఐదేళ్లుగా మహిళలు నిర్లక్ష్యానికి గురయ్యారని తెలిపారు.అదేవిధంగా మర్చి ఎనిమదవ తేదీ నుండి పైలట్ ప్రాజెక్ట్ గా ప్రారంభ%శీ% కానున్న టైలరింగ్ శిక్షణపై అవగాహన కల్పించాలని,భవిష్యత్తులో వారికి అందించబోయే లబ్ధిని తెలియజేయాలని సూచిచారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కే.పద్మలత, ఐసిడిఎస్,డిఆర్ డిఎల పిడిలు ఎన్.సూర్యలక్ష్మి,వి. మురళి,గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్.రజని, డిఎంహెచ్ఓ డా.జమాల్ బాషా,ఎల్ డి ఎం.మోతు నాయుడు,పరిశ్రమల అధికారి జి.రవి శంకర్,డిపిఆర్ఓ పి. గోవింద రాజులు,తదితరులు పాల్గొన్నారు.



## వినిరుద్యోగభృతి కి పంగనామాలు పెట్టింది !

- తల్లికి వందనం పథకానికి మోసం చేసింది !
- కూటమి బడ్జెట్ బాహు బలి అప్పుల బడ్జెట్
- వైకాపా,టిడిపి కూటమి రాష్ట్రానికి రాహు కేతువులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ,మార్చి 5 :**డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి,రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి,వైకాపా, టిడిపి కూటమి పార్టీలు రా ష్ట్రానికి పట్టిన రాహు కేతువులని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతి నిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.

బుధవారం విశాఖపట్నం లో మీడియా సమావే శంలో మాట్లాడుతూ వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని తులసి రెడ్డి అన్నారు.వైకాపా అరచేతిలో వైకుంఠం చూపిస్తే కూటమి కైలాసం చూపిస్తోందని అన్నారు.వైకాపా రాష్ట్రాన్ని అ ప్పుల,అరాచక,మద్య,జూద,గంజాయి, డ్రగ్గాంధ్ర ప్రదేశ్ చేసిందన్నారు.కూటమి పాలనలో రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని ఎద్దేవా చేశారు.అప్పుల విషయం లో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది అన్నారు .2023-24 లో వైకాపా ప్రభుత్వం రు 79,775 కోట్లు అప్పు చేయగా,2024- 25 లో కూటమి ప్రభుత్వం రు 98,756 కోట్లు అప్పు చేసింది.2025- 26 లో రు 1,04,383 కోట్లు అప్పు చేస్తామని బడ్జెట్ లో పేర్కొంది. ప్రత్యేక హెూదా సాధించడంలో, రాయ ల సీమకు,ఉత్తరాంధ్ర కు ప్రత్యేక హెూదా సాధిం చడం లో,అటు వైకాపా, టిడిపి కూటమి రెండూ కూడా పూర్తిగా విఫలమయ్యాయి.కూటమి అధి కారంలోకి వచ్చే దానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు. సూపర్ సిక్స్ హామీల ను అమ లు చేయడం లోకూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది.నిరుద్యోగభృతి కి పంగనామా లు పెట్టింది.తల్లికి వందనం పథకానికి మోసం చేసింది.అన్న దాత సుఖీ భవ పథకానికి అన్యా యం చేసింది.యస్సీ,ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారి టీలకు మోసం చేసింది.మహిళలకు ఉచిత బ స్సు ప్రయాణం,మహా శక్తి పథకానికి తిలోదకా లిచ్చింది.సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసింది.

అన్ని వర్గాలను నమ్మించి మోసం చేసిన కూట మి ప్రభుత్వానికి అధికారం లో కొనసాగే అర్హత లేదని తులసి రెడ్డి విరుచుకు పడ్డారు.

ఈ కార్యక్రమంలో విశాఖ డీసీసీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు.లక్కరాజు రామారావు, విశాఖ నగర అధ్యక్షులు.పిరిడి భగత్, విశాఖ డీసీసీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, సమ న్వయకర్తలు సూర్యనారాయణ, సీనియర్ నా యకులు కస్తూరి వెంకటరావు, తదితరులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా ఆగని వైసిపి నాయకుల ఆక్రమణలు.





- నకిలీ ఎల్పీసీలతో 4 ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసిన మహిళా వార్డు మెంబర్.
- ఇప్పటికే ఆక్రమించిన స్థలంలో రెండు ఇల్లులు నిర్మాణాలు.
- మూడో ఇంటిని అప్పట్లో అడ్డుకున్న రెవెన్యూ అధికారులు.
- ఇప్పుడు తిరిగి అక్రమ నిర్మాణాన్ని కడుతున్న వైనం.
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు.

**పరవాడ(పెన్ పవర్):మార్చ్ 5:** మేజర్ పంచాయతీ పరవాడ గ్రామ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 11 లో వైసిపి మహిళ వార్డు మెంబర్ బినామీ పేర్లతో 5 ప్రభుత్వ స్థలాలను ఆక్రమించింది. ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైసీపీ నాయకుల ప్రభుత్వ భూముల ఆక్రమణలు ఆగలేదు. సరి కదా మరింత విజృంభిచాయి.ప్రభుత్వం అప్పట్లో మంజూరు చేసిన ఒక పట్టా ఆధారంగా మరో నాలుగు ఇళ్ల స్థలాలను సదరు వైసీపీ వార్డు మెంబర్ ఆక్రమించింది. వాటికి ఎల్పీసీలు సృష్టించింది. ఆక్రమించిన ఇళ్ల స్థలాల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రెండు ఇండ్లను నిర్మించింది. నాలుగు నెలల క్రితం ఫేక్ ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ సృష్టించి ఆక్రమించిన మరో ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారే గాని పూర్తిస్థాయిలో తొలగించలేదు. ఇంతలో వీఆర్వో వేరే పంచాయతికి బదిలీ కావడంతో కొత్తగా వచ్చిన వీఆర్వో, రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారి, పరవాడ బీసీ కాలనీకి చెందిన ఔట్సోర్సింగ్ లో విధులు నిర్వహిస్తున్న మరో రెవెన్యూ ఉద్యోగి మధ్యమార్గంగా సదరు వైసిపి వార్డు మెంబర్ డీల్ కుదుర్చుకుంది. దీంతో గ్రౌండ్ లెవెల్ లో ఉన్న అక్రమ నిర్మాణం స్లాబ్ స్థాయికి వచ్చింది. విషయం బయటకు పొక్కడంతో స్థానికులు నెలరోజుల క్రితం రెవెన్యూ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయడంతో తిరిగి ఆ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఇదంతా బాగానే ఉన్నా ఇప్పుడున్న విఆర్ఓ సహకారంతో తిరిగి అక్రమ నిర్మాణం చేపట్టడానికి సదరు వైసిపి వార్డు మెంబర్ రంగ సిద్ధం చేసింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మహిళా వైసిపి వార్డు మెంబర్ నిర్మిస్తున్న అనాధకర నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో తొలగించాలని,సదరు వైసిపి వార్డు మెంబర్ బినామీ పేర్లతో నకిలీ ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్లతో ఆక్రమించిన ఇళ్ల స్థలాల పై విచారం జరిపి వాటిని స్వాధీనం చేసుకొని అర్హులైన వారికి ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు.





## జనసేన పార్టీ నాయకుడి ఉదారత.

పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా బోధనా పరికరాలు పంపిణీ.






**పరవాడ ( పెన్ పవర్ )మార్చ్ 5:** మండలం, తానం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు వర్రి పరదేశి నాయుడు తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం విద్యార్థులకు బోధన పరికరాలు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమారు 40 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులు, ఇతర బోధన పరికరాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగాపర్యటన

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.జమాల్ భాషా





**పాడేరు,పెన్ పవర్ మార్చి 05.** అల్లూరి జిల్లా పాడేరు మండలం ఈదురుపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.జమాల్ భాషా ఆకస్మికంగా సందర్శించరు ఆశ మీటింగ్లు కావడంతో ఆరోగ్య కేంద్రంలో ముందుగా అన్ని వార్డులను, అందుబాటులో ఉన్న అత్యవసర మందులను, రికార్ధులను తనిఖీ చేశారు.

అనంతరం ఆశ మీటింగ్ కు హాజరైన ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ మత శిశు మరణాల గురించి హైరిస్క్ గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.టీబీ లక్షణాలతో బాధపడుతున్నా వారిని సకాలంలో గుర్తించి వెంటనే కళ్ళే (కపం) పరీక్ష చేయించాలని నిర్ధారణ అనంతరం మందులు వాడుతున్నటువంటి క్షయ రోగికి ప్రభుత్వం పౌష్టికాహారం కింద ప్రతినెల (1000 రూపాయలు) చొప్పున ఆరు నెలల వరకు అందిస్తుందని, అదనంగా గిరిజన ప్రాంత క్షయ వ్యాధిగ్రస్తులకు (750 రూపాయలు అనగా మొత్తం 6750)రూపాయలు అందించడం జరుగుతుంది ప్రభుత్వం ఇచ్చే ఈ నాగడుతో సరైనటువంటి పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో పీ.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ శ్రీను డాక్టర్ నరసింహ జిల్లా టీబీ కోఆర్డినేటర్ శేషగిరి, వెంకటేశ్వర్లు టీబీ సూపర్వైజర్ సదానంద ఫీల్డ్ కోఆర్డినేటర్ ధనరాజు పిహెచ్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శుక్రవారం నుండి యధావిధిగా మీకోసం

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్



**పాడేరు,పెన్ పవర్ మార్చి 05** అల్లూరి జిల్లా ఈనెల 7వ తేదీ శుక్రవారం నుండి పాడేరు ఐ.టీ.డీ.ఏ సమావేశలు యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల శాసనమండలి సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి శుక్రవారం జరిగే మీ కోసం కార్యక్రమం రద్దయిన విషయం విధితమే.శాసనమండలి సభ్యుల ఎన్నిక పూర్తయి ఫలితాలు ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని రద్దుచేస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది.ఇకనుండి యధావిధిగా ప్రతి శుక్రవారం మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఫిర్యాదుదారులు గమనించి ఈ శుక్రవారం మీకోసం కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులు అందజేయవచ్చుని కలెక్టర్ వివరించారు.

## మండల టిడిపి సీనియర్ నేతలకు “ఆదరణ” లేదని “ఆవేదన “...!



**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి5:** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో వేధింపులకు గురై, తట్టుకొని నిలబడి, టిడిపి బలోపేతానికి కృషి చేసిన తమకు టిడిపి అధికారంలోకి వచ్చినా అధికారుల ఆదరణ లేదని, అలాగని సొంతపార్టీ నియోజకవర్గ నేతల్లో గుర్తింపు లేదని మండల టిడిపి సీనియర్ నేతలంతా నిట్టూర్పు, నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ గెస్ట్ హౌస్ లో సమావేశమైన నేతలంతా ఇలా విచారం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడిపి బలోపేతానికి కృషి చేసిన తమకు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, అధికారుల్లో ఎటువంటి గుర్తింపు లేదన్నారు. రాష్ట్రమంతా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, మండలంలో ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నట్టే అధికారులు ప్రవర్తిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. మండలంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు తమకు కనీస సమాచారం లేదన్నారు. అధికారుల తీరుపై మండలంలోని 33 పంచాయతీలలో ఉన్న కూటమి నాయకులంతా సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఫిర్యాదు చేస్తామన్నారు. అలాగే పార్టీ నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు కూడా కార్యకర్తలను, నాయకులను గాలికి వదిలేసి వైసిపి నాయకులతో కుమ్మక్కై అభివృద్ధి సంక్షేమ పథకాలు వైసీపీ నాయకులతో కలిసి నడిపిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మండల పార్టీ అధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామమూర్తి, అనిశెట్టి చిరంజీవి, రొంగల గోవిందు, యలమంచిలి వరహాలబాబు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎక్స్ ఎంపిటిసి బి.శివరామరాజు, మండల ఉపాధ్యక్షులు ఉల్లి వెంకటేశ్వర్లు, కురుజు శ్రీను, కులిసెట్టి జోగారావు, బేతాళ అప్పన్న,పల్లాల అబ్బాయిరెడ్డి సర్పంచ్ పీటా సింహాచలం, ఖాన్, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పొటుకూరి సన్యాసిరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఆసుపత్రి లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి.





**అల్లూరి జిల్లా ప్రాంతీయ ఆసుపత్రుల సమన్వయ అధికారిణి కె లక్ష్మి.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 06:** చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన అల్లూరి జిల్లా ప్రాంతీయ ఆసుపత్రుల సమన్వయ అధికారిణి కె లక్ష్మి.

బుధవారం ఆమె స్థానిక సూపరిండెంట్ ఇంద్ర ప్రియాంకతో కలిసి వార్డులలో అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగుల వద్దకు వెళ్లి రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం ప్రారంభం నేపథ్యంలో వడదెబ్బలు, వివిధ రుగ్మతల వ్యాధుల బారిన పడిన రోగులు ఆసుపత్రికి తరలివస్తే రోగులకు అందుబాటులో ఉండాలని మెరుగైన వైద్య సేవలు ఆదేశించారు అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్ గదిని సందర్శించి రోజుకు ఎంత మందికి రక్త పరీక్షలు చేస్తున్నారని, ఎంతమందిలో ఏ వ్యాధులు ప్రబలుతున్నాయో, వ్యాధిగ్రస్తులకు ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది సేవలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయని ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఒక్కొక్కరిని సమావేశం ఏర్పాటు చేసుకొని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి ప్రాంతాన్ని సందర్శించి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న గుత్తేదారులతో చర్చించి, వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టి వంద పడకల ఆసుపత్రిని తమకు అప్పగించాలన్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యాధికారుల నియామకానికి వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే స్పెషలిస్ట్ వైద్యాధికారులు నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాంతీయ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతలు కల్పనకు ప్రత్యేక దృష్టి సారించామని ఆమె అన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరించడంతోపాటు రోగులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశాఖ సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ చంద్రశేఖర్, ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారులు రుక్మిణి, భారతి, లావణ్య, సాయి కృష్ణ, ప్రభావతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రంకన్ డ్రైవ్ 18 కేసుల్లో రూ. 1.80 లక్షల జరిమానా

**మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదా రులపై విస్తృతమవుతున్న పోలీసు తనిఖీలు**

**విజయనగరం క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, మార్చి 5. :** మద్యం సేవించి పట్టుబడితే రూ.10 వేలు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తున్న న్యాయ స్థానాలు ఒక్క రోజునే 18మందిపై నమోదైన డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో రూ.1.80లక్షలు జరిమా నాగా చెల్లించిన 18మంది వాహనదారులు, మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబ డితే.. నేరా న్ని న్యాయ స్థానాలు తీవ్రమైన పరిగణించి, ఇటీవల కాలంలో వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తున్నా రని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 5న తెలి పారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 18కేసులు నమోదు చేసి, విజయనగరం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరుపర్చగా, ఎ.జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ శ్రీమతి బి.రమ్య గారు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.1.80లక్షలను జరిమానగా విధించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపా రు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాల ను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నార న్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగు లో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.



# బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదిక చర్యలు చేపట్టాలి





- రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా సమష్టి కృషి చేయాలి
- బీచ్ సందర్శనలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**పేపర్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 05** :బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ జరిగేలా రుషికొండ బీచ్ లో యుద్ధప్రాతిపాదికన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సమష్టి కృషి చేసి బీచ్ కు పూర్వ వైభవం తీసుకురావాలని, పర్యాటకుల ను విశేషంగా ఆకట్టుకునేలా, సంఖ్య పెరిగేలా తగిన ప్రణాళికలతో పనులు చేయాలని సూ చించారు. పర్యాటకులకు అనుకూలించే విధం గా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. రుషి కొండ బీచ్ కు ఇటీవల బ్లూఫ్లాగ్ రద్దైన క్రమంలో బుధవారం ఆయన రుషికొండ బీచ్ ను సంద ర్శించారు. పరిశసరాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పర్యాట కుల వాహనాల పార్కింగ్, కూర్చొని సేదతీరేం దుకు ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించా రు. పరిశుభ్రతా చర్యలను చూశారు. దుకాణాల సముదాయాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ తదితర అంశాలను పరిశీలించిన ఆయన అధి కారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు.పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులను సమకూ ర్చాలని, ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కిం గ్ కు ఇబ్బంది లేకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలను పాటించాలని పోలీస్ అధికారు లకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని, దుకాణాల స ముదాయాల నిర్వహణ, ఆహార పదార్థాల త యారీ, ధరల నియంత్రణ తదితర అంశాలపై పూర్తి పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. పర్యా టక శాఖ అధికారులు మిగిలిన శాఖల అధికా రులతో సమన్వయం వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ పర్యటనలో ఆయన వెంట టూరిజం శాఖ ఇన్చార్జి ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారి దాస్, వీఎంఆర్డీఏ, టూరిజం, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ నాతవరం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.....







**నాతవరం పెన్ పవర్ ( మార్చి 05):** అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ బుధవారం నాతవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా,స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి,వాటి పురోగతిపై ఎస్సై చింతల భీమరాజు కి అవసరమైన సూచనలు అందించారు.స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉంచిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకుని,వాటికి సంబంధించిన కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు.అలాగే ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని స్పష్టం చేశారు.అలాగే గంజాయి అక్రమ రవాణా సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలనే విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన,

సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు.అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసులు తరచూ పర్యటించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.నాతవరం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి భవనం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.స్టేషన్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి తో పాటు నాతవరం ఎస్సై చింతల భీమరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆధ్వర్యంలో..







**గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీలు**

**గొలుగొండ, కృష్ణదేవిపేట, పెన్ పవర్, మార్చి 5:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై గొలుగొండ ఎస్సై రామారావు, కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు లకు అవసరమైన సూచనలు అందించారు. స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసి ఉంచిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకుని, వాటికి సంబంధించిన కేసుల వివరాలను ట్యాగ్ చేయాలని ఆదేశించారు. అలాగే, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు రవాణా మార్గాల్లో ఆకస్మిక తనిఖీలు (డైనమిక్ చెకింగ్) నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే, గంజాయి అక్రమ రవాణా సమాచారం కోసం ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 1972 ద్వారా సమాచారం అందించాలనే విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ప్రజల సహకారంతో ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసులు తరచూ పర్యటించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ లను నూతన భవనాలను జిల్లా ఎస్పీ సందర్శించి, భవనం నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. అధికారులకు, సిబ్బందికి



పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమలలో జిల్లా ఎస్పీ తో పాటు నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, గొలుగొండ, కృష్ణదేవిపేట ఎస్సైలు ఎం.రామారావు, వై.తారకేశ్వరరావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మార్చి 5** : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## మహిళలు యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి:-ఎంపీ శ్రీభరత్






**గాజువాక బీ పెన్ పవర్ ,మార్చి 05** మహిళ యువ పారిశ్రామికవేత్తగా ఎదగాలని అప్పుడే సమాజం ప్రగతి వైపు పరుగులు తీస్తుంది అని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్ అన్నారు.బుధవారం స్థానిక గాజువాక ఆటోనగర్ గ్రీన్ సిటీ సమావేశ మందిరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యా%శీ%పును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ మహిళలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు.వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.మహిళలు ఆర్థిక%శీ%గా రాణించేందుకు కావాల్సిన సహకారాన్ని ప్రభుత్వాలు అందించేందుకు సిద్ధమవుతున్నాయని .రుణాల మంజూరు విషయంలో యూనియన్ బ్యాంక్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) బిజూ వాసుదేవన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు బ్యాంక్ నుంచి ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో విశాఖలో నారీశక్తి బ్రాంచ్ ను ప్రారంభించినట్టు తెలిపారు.బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలతో ఆర్థికాభివృద్ధి చెంది సకాలంలో బ్యాంకుకు చెల్లించాల్సిన రుణాలను చెల్లించాలని సూచించారు.అనంతరం పలువురు మహిళలకు కొత్తగా రుణాలకు సంబంధించి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు షాలిని మీనన్,వి ఆదిశేషులు,రీజినల్ హెడ్ ఆర్ నరసింహ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన మహిళలు అదికం గా పాలుగొన్నారు

## ఆంధ్రా యూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన తేడబారికి సురేష్ కుమార్ కి ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు



**హుకుంపేట పెన్ పవర్ మార్చి.05** అల్లూరి జిల్లా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల పెదబయలు మండలం బొండాపల్లి పదవ తరగతి విద్యార్థులకు ప్లాంకులు పంపిణీ కొరకు విచ్చేసిన డాక్టర్ (వైయస్ఆర్ –టియస్సార్) చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తేడబారికి సురేష్ కుమార్ కి ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోద అప్పారావు ఉపాధ్యాయులు కె.వెంగళబాబు జి.వి.పి.చంద్, కె.కొండబాబు బి.రామరాజు

వి.జోగేశ్వరావు కె.కొండబాబు

జర్సింగి పాఠశాల ఉపాధ్యాయులు వేంకటేష్ ఎస్.తిరుపతి రావు , పి.నారాయణ రావు యువ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

## నేషనల్ హెల్త్ మిషన్ జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్రీయ బాలల స్వాస్త్య కార్యక్రమం

ఆర్.బి.ఎస్.కే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ




**పాడేరు,పెన్ పవర్ మార్చి 05.**అల్లూరి జిల్లా ఆర్.బి.ఎస్.కే కార్యాలయం ఆధ్వర్యంలో ఒకరోజు ఓరియంటేషన్ ప్రోగ్రామును ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి పాడేరు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.జమల్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలపై లైంగిక దాడులు జరగకుండా చూసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాకుండా మన అందరి బాధ్యత కూడా అని దీనిపై సమాజం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలస్వస్థ కార్యక్రమం నుండి ఉదయ్ కుమార్ సైకాలజిస్ట్ తమ అమూల్యమైన సందేశాన్నిస్తూ ఈరోజుల్లో పిల్లలు పలులైంగిక వేధింపులకు గురి అవుతున్నారని వీటి నుండి పిల్లలను ఏ విధంగా అప్రమత్తం చేయాలో అని పూర్వకాలంలో ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవని నేడు స్వతంత్ర కుటుంబాలుగా జీవించటం వలన పిల్లలు ఎదుగుదలకు సరైన పిల్లల ఎదుగుదలకు సరైన విషయాలు బోధించడం లేనందున మరియు పిల్లలకు ఏది మంచో,ఏది చెడు స్కూల్ టీచర్స్ తెలియజేయాలని చాలా విషయాల మీద పిల్లలను కాపాడుకోవడం ఎలా అనేదాని మీద అనేక విషయాలు అవగాహన కలుగజేశారు.ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ ఆఫీసర్స్,వైద్యాధికారులు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్(ఎ.టి.డబ్ల్యూ.ఓ.ఎస్) సర్వ శిక్షణ అభియాన్ ప్రోగ్రాము ఆఫీసర్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్, ఆర్.బి.ఎస్.కే మెడికల్ ఆఫీసర్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల నిర్వహణ నిత్యం పర్యవేక్షించండి.





**జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ,మార్చి 05 :** నగర పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనుల నిర్వహణను నిత్యం పర్య వేక్షించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ మరియు జిల్లా విశాఖ కలెక్ట ర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ పర్యటనలో భా గంగా జోన్ 2 పరిధిలో జోడుగుళ్ళ పాలెం నుం డి నుండి గీతం కాలేజీ ,ఋషికొండ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోడుగుళ్ళ పాలెం నుండి ఋషికొండ వెళ్లే మార్గంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, రోడ్లపై వ్యర్థాలు లేకుండా చూడాలని, రోడ్డుపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, కేబుల్ వైర్ల కొరకు తీసిన గోతులను పూడ్చేందుకు కొంత కాలం పట్టినట్లయితే ఆ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పా టు చేయాలని, సెంటర్ మీడియన్ లలో ఒరిగిన గ్రిల్స్ నకు మరమ్మత్తులు చేపట్టి వాటిని సరిచే యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. ఎన్నికల కోడ్ ముగిసినందున కూడళ్ళ లో పలునాయకుల విగ్రహాలకు ఉన్న ముసుగు లను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారు లను ఆదేశించారు. ట్రాఫిక్ హైలాండ్లలో , ప్రధా న జంక్షన్ లలో ఉన్న మొక్కలను ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని, సెంటర్ మీడియన్ లలో ఎండిపోయిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అలాగే మొక్కలను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయాల ని డిడిహెచ్ దామోదర రావుకు ఆదేశించారు. నగర పరిశుభ్రత, సుందరీకరణ దృష్ట్యా పారిశు ధ్య పనుల నిర్వహణలో నిరంతరం పర్యవేక్షిం చాలని, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ , తరలింపు ,తడి వ్యర్థాలనుండి ఎరువు తయారీ వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక దృష్టిని సారించాలని తద్వారా బహి రంగ ప్రదేశాలు, రోడ్లు నిత్యం పరిశుభ్రత కలిగి ఉంటాయని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి కు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజు, 2,3,4 జోనల్ కమిషనర్లు, ప్రధాన వైద్యా ధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, డిడి హెచ్ ఎమ్.దామోదరరావు, పర్యవేక్షక ఇంజ నీర్ సత్యనారాయణ రాజు, ఏసిపి తిరుపతి రావు ,ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నార

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 5 :** జీవీఎంసీ 90వ వార్డ్, లక్ష్మీనగర్, ఎఫ్ బ్లాక్ నందు రోడ్ లు గుంతలు పడి, శిధిలా వ్యవస్థకి చేరడంతో సమస్యను స్థానిక 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా, బొమ్మిడి రమణ గారు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు సూచన మేరకు లక్ష్మీనగర్, ఎఫ్ బ్లాక్, డిఏవి స్కూల్ వద్ద నుండి అమ్మవారి పాదాలు మరియు ఇతర సబ్ సిసి రోడ్ల నిమిత్తం సుమారుగా రూ.47 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నదులు మంజూరు చేయించడమే కాకుండా, నేడు లక్ష్మీనగర్ ఎంపీపీ ప్రభుత్వ స్కూల్ నందు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంగాధర్, శ్రీనివాస్ నానజీ, 90వ వార్డ్ సీనియర్ తెలుగుదేశం నాయకులు పిల్లల మాణిక్యం, ఎం వి ఆర్ ఎస్ శ్రీను పట్నాయక్, గాడు వెంకట లక్ష్మీ, కర్మిజ్జి జ్యోతి, దేవుడమ్మ,పోతల సతీష్, గుమ్మడి రాధ, లత, హరి,పలక సత్య వేణి తదితరులు పాల్గొన్నారు.

# భలే భలేరా... ఎం వి.వి ప్రసాద్

- రాజానగరం అబ్బర్వర్ని అభినందించిన నారా లోకేష్



**కొయ్యూరు పెన్ పవర్ మార్చి 5:** తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని పేరా భక్తుల రాజశేఖర్ గెలిపించిన సందర్భంగా భలే భలేరా ఎంవి వి ప్రసాద్ అంటూ నారా లోకేష్ అభినందించారు. అనంతరం నారా లోకేష్ తో ఎంవివి భేటీ అయ్యి పాడేరు నియోజకవర్గం లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ పరిష్కార దిశగా చేపడతానని హామీ ఇచ్చినట్లు ఎం వివి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పిల్లలకు పోషణ స్థాయి మెరుగు పడేలా తల్లులు శ్రద్ధ చూపండి.

- ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి.



**కొయ్యూరు,పెన్ పవర్ మార్చి 5:** అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై తల్లులు సక్రమ ఆహార నియమాలు, పోషణ అందిస్తూ వారి ఎదుగుదల మెరుగు పడేలా శ్రద్ధ చూపాలని ఐసీడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయకుమారి అన్నారు. మండలంలోని సురేంద్రపాలెం అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం పి ఓ సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితి, ప్రస్తుతం ఉన్న బరువు లను తనిఖీ చేశారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అందించే ఆహార నియమాలను, పోషణ స్థాయి మెరుగు పడేందుకు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం పై పి ఓ ఈ తల్లులు సమావేశంలో అవగాహన కల్పించారు. అనంతరం పి ఓ మాట్లాడుతూ ప్రతి నెల విధిగా కేంద్రాల్లో పిల్లలకు ఉన్న బరువు స్థాయి నీగమనిస్తూ తగిన ఆరోగ్య , ఆహార పద్ధతులను మరింత పెంపొందించాలని తెలిపారు. ఈ తల్లులు సమావేశంలో సూపర్వైజర్లు సునీతా బాలమణి, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కూటమిదంతా ఫెయిల్యూర్ పాలన



- టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు తమదని చెప్పుకోవ డం సిగ్గుచేటు
- రోజారాణికి అండగా వాసుపల్లి రూ.10,000 ఆర్థిక సాయం
- దక్షిణ వైసీపీ సమన్వయకర్త గణేష్ కుమార్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 5 :** విశాఖ జిల్లా ఫైర్ బ్రాండ్ రోజాగా పిలవబడే వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రోజా రాణి కి వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు సోషల్ మీడియా లో జరుగుతున్న దుష్ప్రచారంపై వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రోజారాణి తన గోడును వైఎస్ఆర్సిపి దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కి విన్నవించుకున్నారు. అశీలమెట్ట కార్యాలయంలో బు ధవారం ఉదయం వాసుపల్లి గణేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైఎ స్ఆర్సిపి నేతలపై కక్షపూరితంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారన్నారు. రోజా రాణిపై అనుచిత వ్యాఖ్యలతోపాటు, మహిళా అని చూడకుండా న్యూడ్ ఫోటోలు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న మైకంలో ఎవరైనా సరే నాయకులు మాట్లాడతారని, దానిని కక్షపూరితంగా వ్యవహరించి ఈ విధంగా దిగజారడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంలో అందరూ డబ్బులు ఉన్నవాళ్లే రారని, నాయకత్వ లక్షణాలు ఉన్నవాళ్లు ప్రజాసేవకే వస్తారన్నారు. నిజమైన ప్రజాసేవకే వచ్చిన తమ నేతలకు పార్టీతోపాటు తాను ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నేడు జరిగిన ఎమ్మెల్సీ ఎలక్షన్లోనే

తొమ్మిది నెలల కూటమి ప్రభుత్వ పరిపాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత మొదలయ్యిందో తెలిపోయిందన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడా నికి జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కూడా గెలిచిన అభ్యర్థి కూడా తమ మద్దతు వల్లే గెలిచారని కూటమి నేతలు ప్రగల్బాలు పలకడం హాస్యాస్పదమన్నారు. అధికారం ఉందని ప్రజల పక్షాన నిలబడుతున్న వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు అరెస్టులకు పూనుకుంటున్నా రని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా ప్రజల సమస్యలు, సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలోవైస్సార్సీపీ విశాఖ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సకలబత్తుల ప్రసాద్, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబుత్తుల రమేష్,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, భాను, సౌత్ యువజన విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షులు భేవర మహేష్, కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు అప్పారావు, చింతకాయల వాసు, రామరాజు,చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు - ప్రయాణికుల ఇబ్బందులు

- రోడ్డు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించలంటున్న వాహనదారులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 05.** మండల పరిధిలోగల కిలగడ ఘాట్ రోడ్, గుమ్మ ఘాటి మలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురెదురుగా వచ్చే వాహనాలు గుర్తించక ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. కిలగాడ, గుమ్మఘాటి మలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా మారిందని, తీవ్ర ఇబ్బందుల మధ్య వాహనదారులు రాకపోకలు సాగిస్తున్న వైనం ఏర్పడిందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలా ఉన్న సంబంధిత శాఖ అధికారుల పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డు ఇరువైపుల ఏ పుగా పెరిగిన పిచ్చి మొక్కలతో ప్రమాదకర మలుపులు సూచించే బోర్డులు కూడ కనిపించకుండా ప్రయాణించాల్సి వస్తుందని, రహదారి ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

# మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లాలో








- మహిళా దినోత్సవ ర్యాలీలో పెద్ద సంఖ్యలో
- మహిళలు భాగస్వామ్యులు కావాలి
- మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టాలి
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, మార్చి. 5 :** జిల్లా కేంద్రంలో మార్చి 8న చేపట్టే మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 5న ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మహిళా పోలీసు స్టేషన్ను సందర్శించి, పోలీసు స్టేషను ప్రాంగణం, గదులను, మహిళా దినోత్సవ ముగింపు వేడుక ఏర్పాట్లును పరిశీలించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – అంతర్జాతీయ మహిళా దినోత్సవంను మార్చి 8న ఘనంగా నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మార్చి 1 నుండి 7 వరకు మహిళా సాధికారత వారోత్స వాలను జిల్లాలో నిర్వహిస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులకు లింగ వివక్షతపై చిత్ర లేఖనం పోటీలను మార్చి 5న నిర్వహించామన్నారు. జిల్లా కేంద్రంలోని మ హిళా పోలీసు స్టేషను వద్ద మార్చి 8న నిర్వహిం చనున్న మహిళా దినోత్సవ ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ముగింపు వేడుకల్లో వక్తృత్వ, వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు సర్టిఫికేట్స్, బహుమతులను ప్రధానం చేయనున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

అనంతరం, మహిళా పోలీసు స్టేషనులో సిబ్బంది ఎవరు, ఎప్పటి నుండి పని చేస్తున్నది, వారు నిర్వర్తించే విధుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళా పోలీసు స్టేషనులో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగు సిబ్బంది పని తీరును, భార్య భర్తల వివాదాల్లో కౌన్సిలింగు నిర్వహిస్తున్న తీరును జిల్లా ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే మహిళలు చిన్న పిల్లలతో వేచి ఉండేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిని, మహిళలకు ఇబ్బంది కలగకుండా పోలీసు స్టేషనుల్లో అందుతున్న సౌకర్యాలు, వసతుల ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. మరింత మెరుగ్గా పోలీసు స్టేషన్ ప్రాంగణాన్ని గ్రీనరీతో, ఆహ్లాదక రంగా మార్చాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీ ఎం.శ్రీని వాసరావు, మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు ఈ.న ర్సింహమూర్తి, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌ దరి, ఎస్ఐ నర్సింగరావు మరియు ఇతర పోలీ సు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా :-

మసీద్ క్యూబా అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్ :-





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 05:-** చింతపల్లి మసీదు క్యూబా లో బుధవారం రోజున జమాత్ ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో జనాబ్ మహమ్మద్ ఇబ్రహీం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు షేక్ సయ్యద్ నాజం శ్రీకాకుళం చింతపల్లి మసీదు అధ్యక్షులు మీరా సాహెబ్, చింతపల్లి జమాత్ కార్యకర్తలు రంజాన్ మాసం ముందుగా ముస్లిం సోదరులు 30 మంది నిరుపేద కుటుంబాలకుబియ్యము పప్పులునూనె గోధుమపిండి తదితర నిత్యవసర సరుకులను ఉచితంగా అందజేశారు

ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు మీరా సాహెబ్, మండల ప్రజా పరిషత్తు కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి గ్రామపంచాయతీ వైస్ సర్పంచ్ నూర్ సాహెబ్ , మసీదు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలి..






జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి..

**కురుపాం/ పార్వతీపురం,పెన్ పవర్, మార్చి 5 :** జిల్లాలోని ప్రతి ఒక్కరూ చట్టాలు, హక్కులపై పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి ఆడపిల్లలకు, మహిళలకు పిలుపునిచ్చారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమం మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. స్థానిక ఆర్.టి.సీ కాంప్లెక్స్ వద్ద గల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. బాలికల చదువు దేశానికి వెలుగు, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం, బాలల రక్షణ మనందరి బాధ్యత నినాదాలతో అవగాహన చైతన్య ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ఎస్పీతో పాటు ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్ పాల్గొని, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆడ పిల్లలకు, మహిళలకు ఎల్లవేళల తోడుగా, రక్షణగా ఉంటుందని అన్నారు. అందులో భాగంగానే పోలీస్ శాఖ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలికల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సాధికారితకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. సమాజంలో మహిళల పట్ల గౌరవం చూపి, ఆత్మస్థైర్యం నింపాల్సిన బాధ్యత మనపై ఉందని గుర్తుచేసారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా సమానత్వంతో ప్రోత్సహించాలని కోరారు. ముఖ్యంగా అమ్మాయిలు సైబర్ నేరగాళ్ల మోసపూరిత మాటలు, ప్రలోభాలకు గురికారాదని హితవు పలికారు. ఆడపిల్లలు అన్నింటా రాణించాలంటే విద్య ఒక్కటే మార్గమని, కావున ప్రతీ ఆడపిల్ల చదువుపై దృష్టి సారించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సురాన అంకిత్ మహావీర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారి డా. టి.కనకదుర్గ, ఇతర అధికారులు, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ అమర ఉత్సవాల ప్రారంభం





**అల్లిపురం: పెన్ పవర్ మార్చి 5:**కెప్టెన్ రామారావు జంక్షన్, అచ్చియ్య మ్మపేటలో వెలసిన రేణుక ఎల్లమ్మ అమ్మవారి 25వ వార్షిక జాతర మహొత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభించినట్లు ఆలయ గౌరవాధ్యక్షుడు పీల వెంకట అప్పల నాయుడు, ఆలయ అధ్యక్షుడు కర్రి నీలకంఠం తెలిపారు. ఈ25వ వార్షికోత్సవం సంద ర్భంగా బుధవారం బృందావన్ లాడ్జి దరి పీల వెం కట అప్పలనాయుడు ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఆభరణాలు మేళతాళాలలో ఊరేగించారు

6వ తేదీ గురువారం తొలేళ్ల ఉత్సవం సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చనలు, దీప, ధూప నైవే ద్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7వ తేదీన అమ్మవారి జన్మన క్షత్రం మృగశిరలో జాతర చేపట్టనున్నట్లు తెలి పారు. అమ్మవారిని అభిషేకించేందుకు సుమారు వంద మంది మహిళలు పోలేరమ్మ సతకం పట్టు నుంచి కలశాలతో తిరువీధి నిర్వహిస్తారన్నారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో పలు సాం స్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి అనుపు ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. పాల్గొన్న వారు వాసుపల్లి నారాయణ, పంపాన గణేష్, బొడ్డేటి ప్రసాద్, గానగల్లా సత్యవతి, కామేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పీ.లుకు గ్యాస్టిక్. క్యాన్సర్ వ్యాధులపై అవగాహన





**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 5. :**పద్మనాభం మండలంలోని గ్రామంలో ఉన్న శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పద్మనాభం మండల గ్రామీణ వై ద్యులకు విజయనగరంలో ఆర్ .అండ్ .బి గెస్ట్ హౌస్ .కంటోన్మెంట్ దగ్గరలో ఉన్న మహీంద్రా హాస్పిటల్ అధినేత డాక్టర్.మహేంద్రగిరి డ్యూటీ

డాక్టర్. జయశంకర్ కృష్ణ గ్యాస్టిక్. క్యాన్సర్. స్త్రీ ల వ్యాధులు కడుపు నొప్పి చిన్నప్రేగు ఒరుపు వ్యాధుల గురించి చక్కటి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు కల్పించారు అవగాహన సదస్సు లో విజయనగరం జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ వైద్య విజ్ఞాన అవగాహన సదస్ మండల గ్రామీణ వై ద్యుల అధ్యక్షులు. ఆర్ .అప్పారావు ఆధ్వర్యం లో జరిగినది. మండల గ్రామీణ వైద్యులందరూ పాల్గొన్నారు.

# మండలంలోఅభివృద్ధికార్యక్రమాలపై డి.ఎల్.పి.ఓ సమావేశం:-



ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు :-

**చింతపల్లి పెన్ పవర్ మార్చ్ 5 :-**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు చింతపల్లి ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు, పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి , పిఎస్. కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మీటింగ్లో దిగువ తెలిపిన ఎజెండా అంశాలు చర్చించడం జరిగింది




హౌస్ టాక్స్ కలెక్షన్ మార్చి 10 నాటికి 50% పూర్తి చేయాలి. మార్చి 30 కి వంద శాతం పూర్తి చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు.

కల్పించడం. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి పంచాయతీ కార్యదర్శి సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి. దీనిలో భాగంగా అన్ని పిడబ్ల్యుసి స్కీమ్స్, గ్రావిటీ స్కీమ్స్ యొక్క పైప్ లైన్లు రిపేర్లు, మోటార్ రిపేర్లు చేసుకొని ప్రజలకు మంచినీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఎక్కడైనా చేతి బోర్లు రిపేర్లు ఉంటే మండల పరిషత్ వారిచేనుంచి చేసుకోవలసిందిగా షెడ్ నిర్వహణ తడి పొడి చెత్త సేకరించి షెడ్స్ ను ఫంక్షన్ లోనికి తేవాలి.తడి పొడి చెత్త సేకరణ విషయమై గ్రామాల్లో మైకుద్వారాఅవగాహనతెలియ చేయగలరని,. జి ఎస్ డబ్ల్యు సర్వేల విషయంలో సచివాలయ సిబ్బంది అందరూ కూడా తప్పకుండా సర్వేలో పాల్గొని మిస్సింగ్ సిటిజన్స్, ఎం ఎస్ ఎంఈ, చిల్డ్రన్స్ విఔట్ ఆధార్, వర్క్ ఫ్రం హోం ఇతర సర్వేలనుపూర్తిచేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం బహిరంగ వేలం- జెసి చిన్న రాముడు

**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 5.** తూర్పుగోదావరి జిల్లాలో వివిధ శిక్ష కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన బియ్యాన్ని వేలం వేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజుల కింద వివిధ కేసుల్లో పట్టుబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని సీజేసి గోపాలపురం ఎంఎల్ఎస్ గోదాంలో నిలువ చేసామన్నారు. సుమారు 47.274 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అమ్మకానికి బహిరంగ వేలం నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 11వ తేదీన 11 గంటల నుండి గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించనున్నామని ఆసక్తి ఉన్న లైసెన్సు కలిగిన వ్యాపారులు పాల్గొన్న వచ్చునని ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనే అర్హత కలిగిన వ్యాపారులు రెండు లక్షల రూపాయలు ధరావత్ సొమ్ము జాయింట్ కలెక్టర్ తూర్పుగోదావరి జిల్లా పేరున డిడి రూపంలో చెల్లించాలన్నారు. కిలో బియ్యం 30 రూపాయలుగా ప్రభుత్వం ధర నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ వేలం నిర్వహణకు సంబంధించి సర్వహక్కులు జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి ఉంటాయన్నారు.

## విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరిస్తాం

# సర్పంచ్ బొత్తాడ. గౌరీశంకర్





**గుమ్మలక్ష్మీపురం మార్చి 5, పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీలో రానున్న శ్రీశ్రీశ్రీ కైలాసనాథ ఆలయ వార్షికోత్సవం మరియు అమ్మవారు పండగ లు జరగనున్న నేపథ్యంలో విద్యుత్ సమస్యలు ఎదుర్కోకుండా ఉండటం కోసం బుధవారం నాడు గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బొత్తాడ. గౌరీ శంకర్రావు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల తేదీ:- 25/03/25 నుండి 29/03/25 వరకు జరుగునున్న శ్రీశ్రీశ్రీ కైలాసనాథ వార్షికోత్సవం మరియు మే నెల తేదీ:- 12/05/25 నుండి 21/05/25 తేదీ వరకు జరగబోయే అమ్మవారి పండుగలు దృష్టిలో పెట్టుకొని, విద్యుత్ సమస్య ఎదుర్కోకుండా ఉండటానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. అలాగే ఎలక్ట్రికల్ ఇంజనీర్:- రవికుమార్ తో మాట్లాడి యాత్ర జరిగే ప్రాంగణంలో విద్యుత్ లోడ్ సరిపడేటట్టు ఒక కొత్త ట్రాన్స్ఫార్మర్ వేయడం జరిగిందని అదేవిదంగా గవర్నమెంట్ హాస్పిటల్( సామాజిక ఆరోగ్య కేంద్రం) ఎదురుగా 100,కేవి కొత్త ట్రాన్స్ఫార్మర్ కూడా వేయటం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న డ్యామేజ్ పోల్స్ ని తొలగించి ఆ స్థానంలో కొత్త ఫోల్స్ ని కూడా వేయించామని ఆయన అన్నారు.

అనంతరం గడ్డి కాలనీలో వీధిలైట్లు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గౌరీ శంకర్ తో పాటు ఎల్. ఐ :- లక్ష్మణరావు, మరియు లైన్ మాన్ లు :- రమణ, కిషోర్ జూనియర్ లైన్మెన్ :-ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య అందరి హక్కు

- ఇది సెంట్రల్ జైలు కాదు "పరివర్తనశాల"
- కారాగార పర్యవేక్షణాధికారి యం.మహేష్ బాబు
- విశాఖకేంద్ర కారాగారంలోఏపీ ఓపెన్ స్కూల్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలు వ్రాస్తున్న ఖైదీలు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 5:**

ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్మీడియట్ కోర్సు పబ్లిక్ పరీక్షలు విశాఖ కేంద్ర కారాగారంలోనిర్వహిస్తున్నారు. 2024.25 విద్యా సంవత్సరంనకు గాను విశాఖ కేంద్ర కారాగారం నుండి పదిమంది ముద్దాయిలు రెగ్యులర్ గాను మరియు ఐదు మంది ముద్దాయిలు సప్లమెంటరీ గాను ఇంటర్మీడియట్ కోర్సు కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో నలుగురు ముద్దాయిలు కేంద్ర కారువగారం రాజమండ్రి కి బదిలీ అయ్యారు మిగిలిన 11 మంది ముద్దాయిలు విశాఖ కేంద్ర కారాగారం లో నందు గల పరీక్ష కేంద్రం నందు పరీక్షలు హాజరయ్యారు.వీరికి పరీక్షలు నిర్వహించడానికి ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ సిఎస్ నుండీ ఒకరు,సి ఎస్ నుండి ఇద్దరు,

డి వో నుండి ఒకరు పరీక్ష పరిశీలికుడు విధులను నిర్వహిస్తున్నారని విశాఖ కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారి ఎం మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైన వీఐసీటీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి. 5 :**ఏపీలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో విశాఖ పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన విశాఖపట్నం అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్ సముద్ర పర్యాటక రంగంలో కీలకం కానుంది. రానున్న జూన్, జులై, ఆగస్టు నెలల్లో క్రూయిజ్ నౌకలు నగరానికి రానున్నాయి. రూ.77 కోట్ల నిధులతో ప్రధానమంత్రి మోదీ మిషన్లో భాగంగా వి.పి.ఏ.అంతర్జాతీయ ప్రమాణాలతో టెర్మినల్ ఏర్పాటు చేసింది. పర్యాటకులు ఇక్కడి పర్యా టక ప్రదేశాలను చూసొచ్చేలా ప్రణాళికలు రూ పొందించారు.

## వి.ఆర్.పురం బి.సి కాలనీలో ప్రభుత్వ వైద్య శిబిరం

● టిడిపి,జనసేన,బిజెపి మండల నాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి 5:** వి.ఆర్.పురం బి.సి.కాలనీ గ్రామంలో బుదవారం టిడిపి, జనసేన,బిజెపి,మండల నాయకులు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ డాక్టర్ పుల్లయ్యతో మాట్లాడారు.వి.ఆర్.పురం బిసి కాలనీ గ్రామంలో డాక్టర్,అనిల్,కుమార్,వైద్యశాల సిబ్బంది. ఆద్వర్యంలో ప్రభుత్వ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

అనంతరం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు,రోగులకు పరిక్షలు నిర్వహించి,తగిన మందులు అందజేశారు.త్రాగునీరుకు సంబందించిన ఆర్.బ్ల్యూ.ఎస్ అధికారులు చేతి పంపు ద్వారా వచ్చే త్రాగునీరు ను పరీక్షల కోసం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ వి.ఆర్.పురం బి.సి.కాలనీ ప్రజలకు కాళ్ళునొప్పులు జ్వరాలు తగ్గించే వరకు పై అధికారులతో మాట్లాడి,మెరుగైనా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని, ప్రజలకు హామీ ఇచ్చారు.వి.ఆర్.పురం బి.సి.కాలనీ ప్రజలు కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల కన్వీనర్ ముత్యాల సిద్ధు,మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,నాయకులు బొర్రా ఆది,బొర్రా సూరిబాబు,ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది. ఆశా వర్కర్ల అలివేలు,బి.సి కాలనీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓడలరేవు గ్రామస్తులను ప్రోమోటెక్ కంపెనీ మోసం చేసింది



**అల్లవరం,పెన్ పవర్, మార్చ్ 05:** ఓడలరేవు ఓఎన్జిసి నిర్మాణ పనుల్లో కాంట్రాక్ట్ సంస్థ అయినా ప్రోమోటెక్ కంపెనీ ఇచ్చిన హామీ నెరవేర్చకుండా ఓడలరేవు గ్రామ ప్రజలను మోసం చేసిందని ఆ గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో నిరుద్యోగులైన యువకులకు వారి అర్హతలను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాట ఇచ్చారని, కానీ తీరా ఆ మాట తప్పి మోసానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంపినీ కేవలం 18 మందికి ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందని, ఇంకా చాలామంది ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మిగిలిపోయిన అర్హులైన యువకులకు వారి అర్హతను బట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని లేకపోతే సంస్థ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ ముందు గ్రామస్తులు నిర్వహిస్తున్న నిరసన బుధవారం నాటికి మూడో రోజుకు చేరింది. సంస్థ తమ డిమాండ్లను గనక అంగీకరించుకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఉద్యమకారులకు మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరు సత్తిబాబు రాజు, జనసేన నాయకుడు గుర్రం కృష్ణ టెంట్ వద్దకు వచ్చి తమ సంఘీభావం తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కొల్లు విష్ణుమూర్తి, నాతి లెనిన్ బాబు, కానుమేను రామ్ కుమార్, పాలమూరి వెంకటరెడ్డి, కొల్లు త్రిమూర్తులు, ఇల్లింగి శ్రీను, పెనపోతు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోరబాలికలకు అవగాహన కార్యక్రమం






**కాజులూరు,పెన్‌పవర్,మార్చి5:** మండల పరిధిలోని గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంతర్జాతీ మహిళా దినోత్స వారోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం 9,10 తరగతి చదువుతున్న కిషోర బాలికలలకు కెరీర్ ఆపర్చునిటీ ఆఫ్ గాల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎస్‌బి మాణిక్యాంబ ఆధ్వర్యంలో జరిగింది.అలాగే గుడ్ సిట్టింగ్ అచీవ్‌మెంట్ పై బాలికలకు యానం ఐటీ కాలేజ్ ఇన్ స్ట్రక్టర్ ఎల్.ప్రసాద్ ప్రత్యేక అవగాహన కల్పించారు.ప్రధానంగా బాలికల చదవు మధ్యలో ఆగిపోకూడదన్నారు.వారు చేరుకోవాల్సిన గమ్యాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు.అనంతరం మాణిక్యాంబ మాట్లాడుతూ బాలికలు చదవుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు.ప్రస్తుత సమాజంలో బాలికలు ఉన్నత చదువులు చదువుకుని తల్లిదండ్రులకు మంచి గుర్తింపుతీసుకురావాలని సూచించారు. విద్యతోపాటు సాంకేతిక రంగాలలో మహిళలు ముందడుగు వేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి, సమాజ అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు.విద్యార్థినులు మరికొందరి విద్యార్ధినులకు స్పూర్తిగా నిలవాలని సూచించారు.కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ఎస్.ఎస్.బి. సుశీలామణి, కాజలూరు మండల అంగన్వాడీ కార్యకర్తలు,స్కూల్ విద్యార్ధినిలు తదితరులు పాల్గొన్నారు.

# జయహెూ మహిళా ర్యాలీ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 5:** అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు సందర్భంగా బుధవారం జగ్గంపేటలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా జయహెూ మహిళా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జగ్గంపేట సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. మహిళల రక్షణ మనందరి బాధ్యత, బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, సీడీపీవో ఎం.పూర్ణిమ, అంగన్వాడీ టీచర్లు, మహిళా వార్డు పోలీసులు పాల్గొన్నారు.



# సత్తెమ్మ తల్లి జాతర మహెూత్సవం.

**అన్నదాన కార్యక్రమం.**

**అమ్మవారిని దర్శించుకున్న ప్రకాష్.**

**మండపేట. పెన్ పవర్.మార్చి 5:** ధర్మగుండం చెరువు ధర్మగుండం కాలనీ లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఐదవ వార్షికోత్సవ మహెూత్సవాల్లో భాగంగా బుదవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి జాతర మహెూత్సవాలు నాలుగు రోజులు పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపేట మునిసిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ అమ్మవారిని దర్శించుకున్నారు. విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి కమిటీ సభ్యులు కుంచె మాణిక్యం ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో పాలచర్ల వెంకన్నబాబు, నవర జోగేశ్వరరావు, సుంకర మురళి, గున్న శ్రీను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# చెత్త నుండి సంపద సృష్టి.



**మండపేట. పెన్ పవర్. మార్చి 5:** వెలగతోడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద చెత్త నుండి సంపద సృష్టి పై బుదవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వెలగతోడు గ్రామ పంచాయతీ కార్యదర్శి వీ వి ఆర్ కే రాజు ఆధ్వర్యంలో కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఈ సదస్సు నిర్వహించారు . చెత్త నుండి సంపద తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండలంలో గల అన్ని పంచాయతీ ల్లో చెత్త సేకరణ లో భాగంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించడం శిక్షణ ఇచ్చారు. సేకరించిన చెత్త నుండి సంపద ఏ విధంగా తయారు చేయలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకం..





- **రాష్టానికి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా సోషల్ మీడియా పనిచేయాలి.**
- **వైసిపి సోషల్ మీడియా కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా.**
- **వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 5:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమని, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా వైసిపి సోషల్ మీడియా పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కోరారు.బుధవారం మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా ద్వారా ఎంతో బలం చేకూరుతుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత సోషల్ మీడియా సభ్యులు తీసుకోవాలని గిరిబాబు కోరారు. సోషల్ మీడియా సభ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని గిరిబాబు భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి,శంఖవరం మండలాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవోలు 3, 4, 5, 20,లపై అవగాహన సదస్సు






**లేఔట్లకు 21 రోజుల్లో అనుమతి ఇవ్వాలి**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 5. :** పురపాలక మంత్రిత్వ శాఖ ఇటీవల జారీ చేసిన జీవోలు 3, 4, 5, 20లపై వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్లో డీటీసీపీ అధికారులు ఎల్ టి పి ఎస్ కు, ఇంజనీర్లు కు, ప్లానింగ్ సెక్రటరీల కు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త జీవో ల్లో భవన నిర్మాణాలు, లే అవుట్ల అభివృద్ధి ని బంధనలను పాటించాలని కోరారు. కొత్త జీవో ల్లో కొన్ని వెసులుబాట్లు కల్పించారని తెలిపారు. లేఔట్లకు 21 రోజుల్లో అనుమతి ఇవ్వాలని నిర్దే శించినట్టు చెప్పారు. యుటిలిటీస్ బ్లాక్ ఎమిని టీస్ బ్లాక్ లకు నిర్దిష్టమైన నిబంధనలు పెట్టారని తెలిపారు. 40 అడుగుల రహదారులు 5 ఎక రాల లోపు లే అవుట్లలో ఒకటి, 5 ఎకరాలు దాటితే రెండు ఉండాలని చెప్పారు. జాతీయ రహదారి, రాష్ట్ర హైవేలకు ఆనుకుని ఉన్న లేఅవుట్ల విషయంలో సంబంధిత అధికారుల నుంచి ఎన్ఓసీ తెచ్చుకోవాలన్నారు. లేఅవుట్ల లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయా లన్నారు. నదులకు సమీపంలో అభివృద్ధి చేసే లేఔట్ల విషయంలో బఫర్ జోన్ 100 నుంచి 50 మీటర్లకు తగ్గించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీఎమ్ఆర్డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, ప్లానింగ్ ఆఫీసర్ వేంకటేశ్వర రావు, డీసీపీ హరిదాసు, డీసీపీ రామోహన్,పీఓ మౌనిక, డీటీసీపీ ఆర్డీ పి. నాయుడు, పీసీపీఐఆ ర్ పిఓ చైతన్య, డిటిసిపిఓ నాయుడు, ఏపీవో కిషోర్ కుమార్, డిటిసిపి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావ ణి జీవీఎంసీ ఎసిపి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ

**గంగవరం, పెన్ పవర్, మార్చి5:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఐ. వి. రమణ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మా శ్రామిక మహిళా పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం గంగవరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యే అన్నారు సంపూర్ణ మద్యపానషేధం అమలుపరిచి మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకురాలు సత్యవతి మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన రంపచోడవరంలో ప్రపంచ శ్రామిక మహిళా పోరాట వారోత్సవాల్లో భాగంగా భారీ బహిరంగ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని ఆదివాసీ మహిళా సంఘాల నాయకులు ,ప్రజాసంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు వెంకటలక్ష్మి ,పోచమ్మ, చంద్రమ్మ ,చిలకమ్మ ,లావణ్య, పూజిత ,అమృత ,కీర్తన, నూకారెడ్డి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు నేడే డ్రా,

**పెనుమంట్ర, పెన్ పవర్, మార్చి-05:** గీత కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాల ఎంపికకు డ్రా పక్రీయ నేడు మధ్యాహ్నం 3.00 గంటలకు భీమవరం కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడును. డ్రాలో ఎంపికైన వారు వెంటనే రూ. 5,41667-/- రిటైల్ ఎక్సైజ్ సుంకం చెల్లించవలెను. కావున ధరఖాస్తుదారులు అందరూ ఈ విషయమును గమనించగలరని ఎక్సైజ్ శాఖ తెలిపింది.

## అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 5:** అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పలువురు అన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో ఎస్సీ లకు చెందిన స్మశాన స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు బుధవారం సర్పంచ్ పీతల బుచ్చిబాబు, కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పై దృష్టి సారించిందనారు. గుంతలు లేని రోడ్ల ను నిర్మిస్తోందనారు. మారుమూల గ్రామాల్లో సైతం తారు రోడ్లు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ డిఏ దళిత కమిటీ సభ్యులు మలకా వెంకట్రావు, మేళం గాంధీ, గరపాక మూర్తి, సిరా వెంకటేశ్వరరావు, పిట్టా వెంకటేశు లు, ఎన్ శ్రీను, ఎం.డేవిడ్ రాజు, కూటమి నాయకులు వి.రాంబాబు, అడపా వెంకన్న బాబు, రామానాయుడు, రవి, రాజేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రెవరెండ్ డేవిడ్ పాల్, రెవరెండ్ రాజశేఖర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి పనులు ప్రారంభించారు.

## స్వచ్ఛ మండపేట కోసం ప్రతిజ్ఞ...



**మండపేట. పెన్ పవర్.మార్చి 5 :** మండపేట ను స్వచ్ఛ మండపేట తీర్చిదిద్దుతామని మునిసిపల్ సిబ్బంది, మెప్మ అర్పి లతో మున్సిపల్ కమీషనరు టి.వి.రంగారావు ప్రతిజ్ఞ చేయించారు. శ్రీనగర్, బ్యాంక్ కాలనీ ఏరియాలలో బుదవారం కమిషనర్ పర్యటించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్లు బి.అంజనేయులు, డి.పవన్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు., మెప్మా సి ఎం ఎం సుజాత.,ఆర్.పి లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పురాతన రామాదుర్గం గుడికి రోడ్డు మార్గం కల్పించి,మరమ్మత్తులు చేయించాలి.

- ఆదివాసి జేఏసీ నాయకులు తెల్లం శేఖర్ డిమాండ్.

**దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్,5** మండలంలో పూడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నేలకోట గ్రామానికి సమీపంలో ఉన్న పురాతన రామాలయం రామదుర్గం గుడి వరకు బీటీ తారు రోడ్డు వేయాలని ఆదివాసి జేఏసీ నాయకులు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు.శరభవరం గ్రామపంచాయతీ పరిధిలోని కమలం పాలెం జంక్షన్ నుండి శరభవరం గ్రామం మీదుగా నేలకోట గ్రామం వరకు రోడ్డు మొత్తం శిథిల వ్యవస్థకు గురవడంతో ఈ రోడ్డుమీద ప్రయాణం చేయాలంటే భక్తులు మరియు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కావున 2025 సంవత్సరం ఏప్రిల్ 6 వ,తేదీన శ్రీరామనవమి సమీపిస్తున్నందున భక్తులకు మరియు ప్రయాణికుల సౌకర్యార్థం భక్తుల మనోభావాలను దెబ్బ తినకుండా సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన బీటీ తారు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి,బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయిరాంరెడ్డి,బిజెపి కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి,యువ మోర్చ మండల అధ్యక్షుడు నడిపూడి గణపతి రెడ్డి,వల్ల రామీరెడ్డి,వల్లా పోసిరెడ్డి,ముర్ల రమేష్ రెడ్డి,వల్లా లక్ష్మణ్ రెడ్డి,నడిపూడి దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంపై ప్రజల నమ్మకమే రాజశేఖర్ గెలుపు

- డాక్టర్ చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 5 :**కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గత వైసిపి పాలనలో కొంటుపడిన అభివృద్ధిని గాడిలో పెట్టి రాష్ట్రాన్ని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే దిశగా కృషి చేస్తున్నటువంటి మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కృషి అందరి కష్టం మన రాజశేఖర్ గెలుపు అలాగే ఈ విజయం పట్టభద్రుల విజయం గా మనం భావించవచ్చు అని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు ప్రభుత్వం అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అలాగే త్వరలోనే డీఎస్సీ కూడా ప్రకటిస్తారని విద్య రంగాన్ని లోకేష్ గారు గాడిలో పెడుతున్నారని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు అలాగే ఎమ్మెల్సీగా ఎన్నికైన రాజశేఖర్ మనందరికీ అందుబాటులో ఉండి మంచి నిర్ణయాలు తీసుకుంటూ మనందరికీ ఉపయోగపడతారని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు హార్దిక శు భాభినందనలు తెలియజేశారు.

# జగ్గంపేటలో భారీగా 492 కేజీల గంజాయి పట్టివేత





- ఎనిమిది మంది అరెస్టు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 5:** ఏజెన్సీ ప్రాంతం నుంచి జగ్గంపేట జగనన్న కాలనీకి గంజాయిని తరలించి అక్కడి నుంచి తమిళనాడుకు తరలిస్తున్న గంజాయి ముఠాను జగ్గంపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకు న్నారు. దీనిపై బుధవారం జగ్గంపేట సీఐ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయిని జగ్గంపేట తీసుకువచ్చి జగనన్న కాలనీలో ఉంచారు. ఇక్కడి నుంచి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు. సమాచారం అందుకున్న జగ్గంపేట పోలీసులు నిఘా పెట్టి దాడి చేశారు. ఈ దాడిలో మహీంద్రకారులో ఉన్న ఏడు బస్తాల గంజాయి, ఇంటిలో ఉన్న పది బస్తాల్లో కలిపి 492 కేజీల గంజాయి, నగదు రూ.2.78 లక్షలు, ఏడు సెల్ఫోన్లు, ఒక హీరో హోండా బైక్ స్వాధీనం చేసుకుని కాకినాడ జిల్లాకు చెందిన ఒకరు, అల్లూరి జిల్లాకు చెందిన ముగ్గురు, తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటకు చెందిన ఇద్దరితో కలిపి మొత్తం ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ.30.52లక్షలు ఉంటుందన్నారు. ఈ కేసులో ఏ1 వ్యక్తి ఏజెన్సీ ప్రాంత సప్లయర్స్ కు మరియు ఇతర రాష్ట్రాల కొనుగోలుదారులకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో మరో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. ఏ1పై రెండు, ఏ2పై ఒక పాత కేసు నమోదై ఉందన్నారు. గంజాయి సమాచారం తెలియగానే చురుకుగా వ్యవహరించిన జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు, కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్, గండేపల్లికి చెందిన హెచ్సీ సలీం, పీసీ పి.కృపారావు, పీసీ బాలాజీ, జగ్గంపేట పీసీ సత్యనారాయణ, హోంగార్డులు అనిల్, వీరబాబు, సోమరాజు, సూరిబాబును ఎస్పీ అభినందించారు. పెద్దాపురం ఎస్ డిపీవో శ్రీహరిరాజు ఆధ్వర్యంలో సీఐ వైఆర్ కె శ్రీనివాస్ ఈకేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఫైనాన్సర్ ఇన్వెస్టిగేషన్ కూడా జరుగుతుంది. గంజాయి వ్యాపారం ద్వారా సంపాదించిన ముద్దాయిల ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎవరైనా సరే ఇళ్లను అక్రమ, అసాంఘిక కార్యక్రమాలకు అద్దెకు ఇస్తే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ బిందుమాధవ్ హెచ్చరించారు.

# ఓఎన్జిసి ఆధ్వర్యంలో సాక్ష్యం 2025 కార్యక్రమం



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 5 :**ఓఎన్జిసి ఆధ్వర్యంలో సాక్ష్యం 2025 కార్యక్రమంలో భాగంగా స్థానిక శాలిపేట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, వక్తృత్వ పోటీలను మూడు విభాగాలుగా విద్యార్థుల మధ్య నిర్వహించారు. 6, 7 తరగతిలో విద్యార్థులకు డ్రాయింగ్, 8 నుండి 10 విద్యార్థులకు క్విజ్, 8 నుండి 10వ తరగతి విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన నేపథ్యం గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ ద్వారా క్లీనర్ ఎన్విరాన్మెంట్ కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఓఎన్జిసి అధికారులు మాట్లాడుతూ సాక్ష్యం 2025 అనేది శిలాజ ఇంధన సంరక్షణ, భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన కాలుష్య రహిత పర్యావరణం కోసం హరిత శక్తులను స్వీకరించడం పై విద్యార్థులకు, సమాజ హితవాదులకు అవగాహన కార్యక్రమంగా పేర్కొన్నారు.ఈ పోటీలలో మూడు విభాగాలలోను ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు జే. సుబ్బలక్ష్మి ఉపాధ్యాయ తరహా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఇది సమిష్టి విజయం

### మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు

### పేరాబత్తులకు కూటమి నాయకుల అభినందనలు




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 5 :** సమిష్టి కృషి వల్లే ఉభయ గోదావరి పట్టభద్రుల ఎన్నికలలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అఖండ మెజారిటీతో విజయం సాధించడం జరిగిందని మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో విజయోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ, కూటమి నాయకులతో కలిసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.
ఈ ఘన విజయంపై మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొల్లా బత్తుల అప్పారావు ,మాజీ ఎంపీటీసీ మాసిమేను గంగయ్య , హర్షం వ్యక్తం చేస్తూ, పేరాబత్తుల రాజశేఖర్కి అభినందనలు తెలియజేశారు.ఈ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ 1,24,702 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థిపై 77,461 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.ఈ గెలుపుతో నియోజకవర్గంలో కూటమి బలం మరింత పెరిగిందని నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో పంతం నానాజీ 71,823 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచారని, ప్రజలు మరోసారి విశ్వాసం చాటి, ఇప్పుడు పట్టభద్రుల ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ కి విశేష మద్దతు లభించడం ద్వారా కూటమికి మరింత బలమైన స్థానం ఏర్పడిందని ఆయన అన్నారు.
ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విజయాలు ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాసిమేను గంగయ్య, గీసాల వెంకటేశ్వరరావు, కప్పల రాజు, రాయుడు శ్రీను, బంగారు సత్యనారాయణ, మాసిమిని శ్రీరాములు, మల్లంపల్లి నారాయణరావు, మేడిశెట్టి కృష్ణ, సహిమీయా తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జగన్ తన స్థాయి ఏంటో తెలుసుకుంటే మంచిది

- జనసేన ఆవిర్భావ సభ సమన్వయకర్త డా. మల్లాడి

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 5 :**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వైకాపా అధినేత ఎమ్మెల్యే జగన్ మోహనరెడ్డి ఓ మీడియా సమావేశంలో పవన్ స్థాయిని గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన ఆవిర్భావ సభ పాయకరావుపేట అసెంబ్లీ సమన్వయకర్త డా. మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు. పవన్ స్థాయిని విమర్శించేముందు తనకు ప్రజలు ఏ స్థాయిని ఇచ్చారనేది గమనించాలని ఆయన హితవు పలికారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ తన స్థాయిని మరిచి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. పవన్ స్థాయి ఏంటో దేశం అంత గుర్తించిందని ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ఇంకా మానసిక స్థితి మార్చుకోలేదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేయగల సత్తా ఉన్న నాయకుడు పవన్ అయితే కడప జిల్లాలో తప్ప రాష్ట్రంలో ఎక్కడా పోటీ చేయలేని పరిస్థితి జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. దీన్నిబట్టి జగన్ తన స్థాయి ఏంటో తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.



# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్ ఎస్పై డి.రామ్ కుమార్





**సీతానగరం, పెన్ పవర్, మార్చి: 05:**ట్రాఫిక్ నిబంధనల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సీతానగరం పోలీస్ స్టేషన్ ఎస్సై డి. రామ్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా సీఐ వై. సత్య కిషోర్ ఎస్సై మాట్లాడుతూ లైసెన్సు లేని యూనిఫామ్ ధరించని ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లకు క్లీనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు, ట్రాఫిక్ నిబంధనలు ప్రమాదాల నివారణ దళితర అంశాలపై అవగాహన కల్పించారు డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకో రాదన్నారు, సెల్ ఫోన్ మాట్లాడుతూ నడపడం వల్ల కలిగే ప్రమాదాల వివరించారు ముఖ్యంగా రహదారుల మలుపుల వద్ద అప్రమత్తంగా వాహనాలను నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు, ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల విద్యాసంస్థల కరస్పాండెంట్లకు అవగాహన కల్పించారు,

# అగ్ని బాధిత కుటుంబానికి సిపిఐ ఆర్థిక సహాయం



**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 5 :**మండలంలోని పెద రాయు గూడెం గ్రామంలోని బానోత్ సురేష్ కు చెందిన పూరీల్లు శివరాత్రి పర్వదినం నాడు అగ్నికి ఆహుతైన ఘటనలో భాగంగా బాధితుడు బానోత్ సురేష్ కుటుంబానికి భారతీయ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు.ఘటన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవటం వల్ల సర్వం కోల్పోయిన కుటుంబానికి కుక్కునూరు సిపిఐ ఆధ్వర్యంలో రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని,దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటా చారి, నాయకులు కురాకుల బాబూరావు,మడిపల్లి రమణయ్య,పల్లెల బిక్షం,మహిళా నాయకురాలు వెంకట రమణ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ సేవ పోలీస్ వారి ప్రధాన విధి

కాకినాడ జిల్లా ఎస్పీ



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 5 :**జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ముగింపు పరేడ్ బుధవారం జరిగింది. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కాకినాడ జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 15న ప్రారంభంమై బుధవారం కాకినాడ జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు పరేడ్ తో ముగిసాయి.శాంతి భద్రతల రక్షణ లోను, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచి వేయడములో ఆర్మడ్ రిజర్వు పోలీసుల కృషి, సహకారం ఎంతో ఉందని తెలిపారు.జిల్లా సాయుధ దళాలు ముగింపు పరేడ్ లో మంచి ప్రతిభ ప్రదర్శించారని సిబ్బందిని అభినందించారు. గత రెండు వారాలుగా జరిగిన వార్షిక మొబలైజేషన్ కార్యక్రమంలో సిబ్బంది శారీరిక దృఢత్వం, ఆయుధాలతో డ్రిల్లు, ఫైరింగ్ లోను, మాబ్ ఆపరేషన్ లోను మంచి శిక్షణ పొందారని, మనమంతా శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేయాలని, అందరూ మంచి ఆరోగ్యముతో ఉండటానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలని ఆకాంక్షించారు.ఈ వార్షిక మొబలైజేషన్ ముగింపు కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఏంజెవి భాస్కర రావు, అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాస రావు, ట్రైనీ ఏఎస్పీ కుమారి సుస్మిత, ట్రైనీ డిఎస్పీ జీవన, పరేడ్ కమాండర్ ఆర్ఐ ఏఆర్ నరసింహ మూర్తి,ఆర్ఐ మోటారు ట్రాన్స్పోర్ట్ వెంకట రావు, సాయుధ దళ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పనుల్లో బెజవాడ పోలీసులు

**విజయవాడ, మార్చి 5, పెన్ పవర్:** సోషల్ మీడియా, యూ ట్యూబర్లతో దోస్తీ చేస్తున్న బెజవాడ పోలీసులు ప్రజల వ్యక్తిగత గోప్యతతో చెలగాటాలు ఆడుతున్నారు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ వ్యవహారంలో కొందరు పోలీసులే వీడియోలు రికార్డు చేసి ప్రైవేట్ వ్యక్తులకు షేర్ చేయడం చర్చనీయాంశంగా మారింది. విజయవాడలో ట్రాఫిక్ చలాన్లు, నిబంధనల ఉల్లంఘన, హెల్మెట్ లేకుండా వాహనాలను నడిపే వారిని పోలీసులు ప్రశ్నించే వీడియోలు ఇటీవల కాలంలో వైరల్ అవుతున్నాయి. మహిళలు, వృద్ధులు, ఉద్యోగుల వాహనాలను తనిఖీ చేసే సమయంలో నిబంధనల్ని ఉల్లంఘిస్తే వారికి జరిమానా విధిస్తున్నారు. జరిమానాలతో పాటు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారి వీడియోలను పోలీసులే సోషల్ మీడియాలో షేర్ చేయిస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనల్ని కఠినంగా అమలు చేసే విషయంలో ఎవరికి అభ్యంతరం లేకున్నా, చలానాలను విధించే సమయంలో పోలీసులు బాడీ కెమెరాలతో రికార్డు చేస్తున్న వీడియోలు, మొబైల్ ఫోన్లలో రికార్డు చేసే వీడియోలను యూ ట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లతో షేర్ చేస్తున్నారు. ఈ తరహా వీడియోలు వైరల్ అవుతున్నాయి. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని సైతం మీడియా ముందు ప్రవేశ పెట్టే సమయంలో ముసుగులు వేసి చూపించే పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి విషయంలో వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాపిక్ కూడళ్ల వద్ద సాధారణంగా విఐపి మూమెంట్ ఉంటే తప్ప పోలీసులు కనిపించరు. రద్దీ సమయాల్లో జనం ఎవరి బాధలు వారు పడాల్సిందే. ట్రాఫిక్ నియంత్రణ సంగతి ఎలా ఉన్నా నిత్యం ఉదయం, సాయంత్రం చలాన్లు రాయడం మాత్రం విధిగా చేపడుతున్నారు. ట్రాఫిక్ జరిమానాలు మార్చి 1 నుంచి గణనీయంగా పెరిగాయి. ఈ క్రమంలో ప్రతి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో పోటాపోటీగా చలాన్లు విధిస్తున్నారు. మద్యం సేవించి




పట్టుబడే వారిని న్యాయస్థానంలో హాజరు పరిస్తే రూ.10వేల జరిమానాతో పాటు జైలు శిక్షలు కూడా విధిస్తున్నారు. ట్రాఫిక్ చలాన్లు వసూలు చేసే క్రమంలో పోలీస్ అధికారులు ఉద్దేశ పూర్వకంగా వాటిని సొంత పబ్లిసిటీ కోసం వాడుకుంటున్నారు. కానిస్టేబుళ్లతో వీడియోలు తీయించుకుని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు షేర్ చేస్తున్నారు. ఆ వీడియోల్లో హెల్మెట్ పెట్టుకోని యువతీ యువకుల్ని పోలీసులు మందలించడం, హెచ్చరించడం వంటివి కూడా ఉంటున్నాయి. జరిమానాలు చెల్లించకపోతే వాహనాలను సీజ్ చేస్తున్నారు. పోలీసులు రికార్డు చేసే వీడియోలను న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా మాత్రమే పరిగణించాల్సి ఉండగా పబ్లిసిటీ కోసం సోషల్ మీడియా వేదికలపై షేర్ చేయడం, వారి ముఖాలను అందరూ గుర్తించేలా షేర్ చేస్తున్నారు. పోలీసుల అధికారిక హ్యాండిల్స్‌లో కూడా మహిళలు, మైనర్ల ఫోటోలను ముఖాలను గుర్తించేలా షేర్ చేస్తున్నారు. పోలీసుల తనిఖీల సందర్భంగా యువతులు, విద్యార్థినులు, మహిళల్ని ప్రశ్నిస్తున్న ఫోటోలను బహిరంగ వేదికలపై షేర్ చేస్తున్నారు. విజయవాడ సీపీగా కాంతి రాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీలు ఉన్న సమయంలో సొంత పబ్లిసిటీ కోసం కొన్ని యూ ట్యూబ్ ఛానళ్లను ప్రోత్సహించారు. పర్సనల్ వీడియోలతో పబ్లిసిటీ చేయించడం, యువతలో గుర్తింపు తెచ్చుకోవడం కోసం వీటిని కొందరు అధికారులు ఉపయోగించే వారు. ఈ తరహా వీడియోలకు మిలియన్లలో వ్యూలు, వేలల్లో లైక్‌లు వస్తున్నాయి తద్వారా అయా ఛానళ్లకు భారీగా ఆదాయం కూడా లభిస్తోంది. ఏపీ పోలీస్ శాఖ వీడియోలను బయటి వారికి షేర్ చేయడం వాటితో ప్రైవేట్ వ్యక్తులకు ఆదాయం పొందడంపై అధికారులు కిమ్మనడం లేదు. పోలీస్ అధికారులు విధుల్లో ఉన్న సమయాల్లో క్లోజప్ షాట్స్, డ్రోన్ షాట్స్ తో సినిమాటిక్ ఎఫెక్ట్‌లతో పబ్లిసిటీ చేయించుకునే వారు. ఆ తర్వాత అధికారులు మారినా మిగిలిన వారు కూడా వాటిని అనుసరించడం మొదలు పెట్టారు. సీఐ స్థాయి అధికారుల నుంచి డీసీపీల వరకు ఇదే బాట పట్టారు. ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగమని తెలిసినా తీవ్ర నేరాలకు పాల్పడినట్టు సోషల్ మీడియాలో దోషులుగా చిత్రీకరిస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల విధించే సమయంలో రికార్డు చేస్తున్న వీడియోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలపై షేర్ చేయడంపై విజయవాడ ట్రాఫిక్ డీసీపీ వివరణ కోరినా స్పందించలేదు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# 5 ఎమ్మెల్సీ ఎన్నికలకు భారీగా ఆశావహులు

**విజయవాడ, మార్చి 5, పెన్ పవర్:**
ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది. గ్రాడ్యుయేట్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడం, ఎమ్మెల్యేల కోటా భర్తీకి నోటిఫికేషన్ వెలువడటంతో అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలైంది. జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అంగీకారం కుదిరింది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక నేపథ్యంలో సోమవారం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో నాగబాబు అభ్యర్థిత్వం ఖరారైనట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు సహా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు, అభ్యర్థుల ఎంపికపై ఇద్దరూ కొద్ది సేపు చర్చించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఎన్ని కలు జరగనున్న ఐదు స్థానాల్లో ఒక దానిని నాగబాబుకు ఇవ్వాలని నిర్ణయించారు. రాజ్యసభ ఎన్నికల సమయంలోనే నాగబాబు పేరు చర్చకు వచ్చింది. అంతకు ముందు టీటీడీ ఛైర్మన్ రేసులో కూడా వినిపించింది. రాజ్యసభ ఎన్నికల సమయంలో నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ప్రకటించారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కూర్చుని ఉండగా.. పవన్ కల్యాణ్ ఆయన వద్దకు వెళ్లారు. అసెంబ్లీలో కొద్ది నిమిషాలు మాట్లాడుకున్న తర్వాత ఇద్దరూ కలిసి సీఎం ఛాంబర్‌కు వెళ్లారు. బడ్జెట్లో వివిధ శాఖలకు కేటాయింపుల పై పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలు ముఖ్యమంత్రితో చెప్పినట్టు తెలుస్తోంది. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రహదా రుల పనులు చాలా వరకు చేశామని.. తాగునీటి సరఫరాపై ఎక్కువ దృష్టి పెట్టామని చంద్రబాబుకు పవన్ వివరించారు. ఉపాధి హామీ ద్వారా రాష్ట్రానికి ఎక్కువ



పలువురు నేతలు అసెంబ్లీలో చక్కర్లు కొడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను ప్రసన్నం చేసుకోవాలని తహతహలాడుతున్నారు. ఖాళీ అవుతున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ సోమవారం మొదలైంది. యనమల రామకృష్ణుడు, బీటీ నాయుడు, అశోక్బాబు, దువ్వారపు

నిధులు రాబట్టుకుని పెద్దఎత్తున పనులు చేయాల్సిన అవసరంపై చర్చించారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రికి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రస్తుతం మండలిలో జనసేన తరపున పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఉన్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన నాగబాబును ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. మంత్రి వర్గంలో ప్రస్తుతం పవన్‌తో పాటు కందుల దుర్గేష్ ఉన్నారు. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే ప్రకటించడంతో మూడో మంత్రి పదవి కూడా జనసేనలో అదే సామాజిక వర్గానికి దక్కనుంది. టీడీపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఆశిస్తున్న వారి జాబితా భారీగా ఉంది. ఎన్నికల పొత్తులో భాగంగా సీట్లు దక్కని వారంతా ఎమ్మెల్సీ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు కూడా ఉన్నారు. చంద్రబాబును, లోకేష్‌ను ప్రసన్నం చేసుకోడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, అశోక్ బాబు వంటి నేతలుఎమ్మెల్సీ స్థానం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఆశిస్తున్న రామారావు, జంగా కృష్ణమూర్తిల పదవీకాలం ఈ నెల 28తో ముగుస్తోంది. శాసనసభలో కూటమి పార్టీలకే అన్ని స్థానాలను దక్కించుకునే అవకాశం ఉంది. ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించడంతో మిగిలిన నాలుగు స్థానాలపై పోటీ తీవ్రంగా ఉంది. బీజేపీ కూడా ఒక స్థానాన్ని కోరే అవకాశం ఉంది. మాజీ మంత్రులు కేఎస్ జవహర్, పీతల సుజాత, కేఈ ప్రభాకర్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, విశాఖకు చెందిన మహ్మద్ నజీర్ అసెంబ్లీలో దర్శనం ఇచ్చారు. దువ్వారపు రామారావుకు మళ్లీ అవకాశం కల్పించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరాలని విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మె ల్యేలు రాత్రి సమావేశమై నిర్ణయించారు. శాసనసభ ఎన్నికల్లో పొత్తులతో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వారంతా ఎమ్మెల్సీ కోసం పోటీపడుతున్నారు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# గందరగోళంగా మారిన టౌన్ ప్లానింగ్

**నెల్లూరు, మార్చి 5, పెన్ పవర్:** ఏపీ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ చెప్పేది ఒకటి ఆ శాఖలో జరిగేది మరొకటి? ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చేలా పలు నిర్ణయాలను .నారాయణ ప్రకటించారు. వంద గజాల్లోపు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు మొదలుకుని అపార్ట్‌మెంట్ల నిర్మాణం వరకు భవన నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలకు చెక్ పెట్టేందుకు పలు నిర్ణయాలను ప్రకటించారు. అయితే మంత్రి నారాయణ చెప్పిన వాటిలో ఇప్పటి వరకు ఒక్క నిర్ణయం కూడా అమలు కాలేదు. తాజాగా గత వారం హైకోర్టు ఆదేశాలతో? పురపాలక శాఖ భవన నిర్మాణ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ విషయంలో ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనల్ని ఉల్లంఘిస్తే మరింత కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ చెప్పిన దానికి ఆ శాఖలో క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలకు పొంతన కుదరడం లేదు. దీనిపై భవన నిర్మాణ రంగంలో ఉన్న వారి నుంచి బహిరంగంగానే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా భవన నిర్మాణదారుల కోసం అందుబాటులోకి వచ్చిన కొత్త సాఫ్ట్ వేర్ తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ ప్రకటించారు. 18 మీటర్ల ఎత్తు లోపు నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సరిపోతుందని టౌన్ ప్లానింగ్ అధికారులతో సంబంధం లేకుండా సరైన పత్రాలు సమర్పిస్తే ఆటోమెటిక్ గా అనుమతులు మంజూరవుతాయని ప్రకటించారు. ఈ విధానం 2019 నాటికి విజయవాడలో అమల్లో ఉంది. అయితే ఆటోమెటిక్ అనుమతుల జారీ విధానాన్ని పూణేకు సంబంధించిన కంపెనీకి అప్పట్లో అప్పగించారు. ప్రభుత్వం భవన నిర్మాణదారులకు ఎవరి జోక్యం లేకుండా ఈ అనుమతులు జారీ చేసే ఉద్దేశంతో సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెడితే అందులో కూడా టౌన్ ప్లానింగ్ వేలు పెట్టింది. కార్పొరేషన్ల పరిధిలో అధికారుల్ని ప్రసన్నం చేసుకుంటేనే ఆన్‌లైన్‌లో అనుమతి జారీ అయ్యేలా మార్పులు చేశారు. దీంతో గత ఐదేళ్లలో భవన నిర్మాణదారులు నరకం అనుభవించారు. అన్ని రకాల ఫీజులు చెల్లించినా కొర్రీలు వేసి ముప్ప తిప్పలు పెట్టేవారు. మునిసిపల్ కమిషనర్లను కూడా ఖాతరు చేయకుండా టౌన్ ప్లానింగ్ విభాగం వ్యవహరించేది.

సెల్ఫ్ సర్టిఫికేషన్ సరిపోతుందా??

భవన నిర్మాణాలకు అనుమతుల విషయంలో స్వీయ ధృవీకరణ సరిపోతుందని గత నెలలో జీవో జారీ చేశారు. ఆ తర్వాత ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ విషయంలో మరికొన్ని నిబంధనలు విధించారు. తాజాగా రిజిస్టర్డ్ ఇంజినీర్లు,ఆర్కిటెక్ట్ లు యజమానుల సమక్షంలో ఆన్ లైన్ లో సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇస్తే సరిపోతుందని ప్రకటించారు. భవన నిర్మాణ అనుమతులను త్వరితగతిన జారీ చేసేలా ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చిందని మంత్రి నారాయణ చెబుతున్నారు. ఓఖఆఖఓా పోర్టల్ లో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. అయితే భవన నిర్మాణాలను కొనసాగించడానికి కార్పొరేషన్ల పరిధిలో మార్టగేజ్ చేయాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే తనఖా పెట్టిన భాగాలను జప్తు చేయడంతో పాటు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ విడుదల కాదు. ఏపీలో 2019 నాటికి 250కు మించిన స్థలంలో 18మీటర్ల ఎత్తు వరకు భవనాలను నిర్మించుకనే వెసులుబాటు ఉంది. ఆ తర్వాత నిర్ణత బాండ్లను చెల్లించి ఆరో అంతస్తు నిర్మాణం చేపట్టేందుకు కూడా వైసీపీ ప్రభుత్వంలో అనుమతులిచ్చారు. దీంతో 250-30గజాల్లోపు స్థలాల్లో ఆరంతస్తుల వరకు నిర్మాణాలను చేపట్టే అవకాశం లభించింది. ఇకపై 18 మీటర్ల లోపు లేదా ఐదంతస్తుల లోపు భవనాల నిర్మాణాల అనుమతులకు స్వీయ ధృవీకరణ పత్రం ఇస్తే సరిపోతుందని ...టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి అవసరం లేకుండానే భవన నిర్మాణాలకు పర్మిషన్ వచ్చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. భవన యజమానులు రిజిస్టర్డ్ ఎల్ టీపీలు,ఇంజినీర్లు లేదా ఆర్కిటెక్ట్ ల సమక్షంలో సరైన పత్రాలు సమర్పించి స్వీయ ధృవీకరణ(అఫిడవిట్)ఇవ్వాల్సి ఉంటుందని మెలిక పెట్టారు. గత నెలలోనే భవన నిర్మాణ అనుమతులకు కొత్త విధానం అమల్లోకి తీసుకొస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. భవన నిర్మాణాల అనుమతుల ప్రక్రియను త్వరితగతిన జారీ చేసేలా ఈ కొత్త విధానాన్ని సర్కార్ అందుబాటులోకి తీసుకొచ్చిందని మంత్రి నారాయణ చెబుతున్నారు. సెల్ఫ్ సర్టిఫికేషన్ ద్వారా నిర్మాణాలకు అనుమతులిచ్చేందుకు అవసరమైన సాఫ్ట్ వేర్ ను ఓఖఆఖఓా పోర్టల్ లోకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ విధానం ఆమోదం పొందిన లేఅవుట్లు, గ్రామ కంఠం,సర్కులేషన్ ప్లాన్లు ఉన్న ప్రాంతాలు,1985 కు ముందు నిర్మించిన భవనాల పునర్మిణానానికి ఉపయోగపడుతుందని మంత్రి చెప్పారు.

టౌన్ ప్లానింగ్‌పై తీవ్ర విమర?శలు..

ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రణాళిక విభాగం పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా విజయవాడ, విశాఖపట్నం వంటి మునిసిపల్ కార్పొరేషన్లలో భవన నిర్మాణాలకు అనుమతులు, ప్లాన్ మంజూరు అంటే ముడుపులతో కూడుకున్న వ్యవహారంగా మారిపోయింది. ఏ ఫీజు ఎంత వసూలు చేస్తారనే వివరాలు ఎవరికి దొరకవు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది చెప్పినంత చెల్లించాల్సిందే. నిర్ణీత ఫీజులు చెల్లించినా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ప్రసన్నం చేసుకోకపోతే వారిని ముప్ప తిప్పలు పెడతారు. ప్లాన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే దగ్గర నుంచి దానికి ఫీజులు జనరేట్ అయ్యే వరకు రకరకాల కొర్రీలు వేసి వేధింపులకు గురి చేస్తుంటారు. ఇక ఖాళీ స్థలాలు కట్టే నిర్మాణాలకు ఆ స్థలం కొన్నప్పటి నుంచి వేకెంట్ ల్యాండ్ టాక్స్ వసూలు చేస్తారు. మధ్యలో ఎందరి చేతులు మారినా అది రికార్డుల్లో ఎక్కినప్పటి నుంచి నిర్మాణదారులు పన్ను చెల్లించాల్సి వస్తోంది. భవన నిర్మాణాలు పూర్తై అవి అమ్ముడుపోయే వరకు ఖాళీగా ఉన్న కాలానికి కూడా ఏపీలో పన్నులు వసూలు చేస్తున్నారు. పాత ఇళ్లను కూల్చి నిర్మాణాలు చేపడితే నిర్మాణం జరిగే సమయానికి కూడా వేలకు వేలు పన్నులు వసూలు చేస్తున్నారు. పాత ఇళ్లకు ఇంటి పన్నులు, డ్రైనేజీ, వాటర్ టాక్స్‌లు చెల్లిస్తూ, కొత్త నిర్మాణాలను చేపడితే ఆ కాలానికి కూడా పన్నులు వసూలు చేస్తున్నారు. అదే సమయంలో కొత్త నిర్మాణాలకు నిబంధనల మేరకు ఫీజులు జనరేట్ చేస్తూ అవే కనెక్షన్లను కొత్తగా ఇస్తున్నట్టు అదనపు వసూళ్లు చేస్తున్నారు. ఒక పాత భవనాన్ని కూల్చి కొత్త నిర్మాణం చేపడితే పాత భవనానికి, కొత్త నిర్మాణానికి కలిపి రెండు వేర్వేరు పన్నుల్ని ఏపీలో మునిసిపల్ కార్పొరేషన్లు వసూలు చేస్తున్నాయి. నిర్మాణదారుల సమస్యల్ని పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# అరకు నుంచి అమెరికాకు కాఫీ




**విశాఖపట్టణం, మార్చి 5, పెన్ పవర్:** అరకు కాఫీకి ఆర్గానిక్ సర్టిఫికేషన్ లభించింది. ఇది ఆదివాసీ రైతులకు ఎంతో మేలు చేయనుంది. ఆర్గానిక్ సర్టిఫికేషన్ ద్వారా అరకు కాఫీని యూరప్‌కు ఎగుమతి చేసే అవకాశం వచ్చింది. దీని ద్వారా దాదాపు 2600 మంది రైతులకు లబ్ధి జరగనుంది. అసలు అరకు కాఫీకి ఎందుకంత డిమాండ్.. ఆర్గానికి సర్టిఫికేషన్ అంటే ఏంటీ.. దాని వల్ల కలిగే లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. అరకు కాఫీని గిరిజన రైతులు సేంద్రియ ఎరువులు ఉపయోగించి పండిస్తారు. రసాయన మందులు వాడకుండా సహజ పద్ధతుల్లో పండించడం వల్ల ఇది మరింత రుచికరంగా, ఆరోగ్యకరంగా ఉంటుంది. సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో సిల్వర్ ఓక్, మిరియాల చెట్ల మధ్య ఈ కాఫీ తోటలు పెరుగుతాయి. ఈ ప్రత్యేకమైన వాతావరణం వల్ల కాఫీ గింజలకు ఒక ప్రత్యేకమైన రుచి, సువాసన వస్తాయి. అరకులో అరబికా రకం కాఫీని పండిస్తారు. ఈ రకం కాఫీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందిఅరకు కాఫీకి అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. దీని రుచి, నాణ్యతకు గాను అనేక అవార్డులు కూడా లభించాయి. అరకు కాఫీ సాగులో గిరిజన రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి శ్రమ, నైపుణ్యం వల్లనే ఈ కాఫీ అంత రుచికరంగా ఉంటుంది. అరకు లోయలో మహిళలు పండిస్తున్న కాఫీలో చక్కటి పరిమళం ఉందని గతంలో ఐరాస ప్రతినిధులు ప్రశంసలు కురిపించారు. కాఫీ సాగు ద్వారా ఆర్థిక సామాజిక విప్లవాన్ని తీసుకురావడంలో అరకు మహిళల కీలక పాత్ర ఉందని, అరకు మహిళలు భారత నారీశక్తికి చిహ్నాలని ఐకాస ప్రతినిధులు కొనియాడారు. అరకు కాఫీ ప్రత్యేకమైన సుగంధ లక్షణాలు కలిగి రుచికి ప్రసిద్ధి చెందింది. ఆర్గానిక్ సర్టిఫికేషన్ వల్ల అరకు కాఫీకి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గుర్తింపు లభిస్తుంది. ఆర్గానిక్ సర్టిఫికేషన్ వల్ల యూరప్, అమెరికా వంటి దేశాలకు అరకు కాఫీని ఎగుమతి చేసే అవకాశం పెరుగుతుంది. ఆర్గానిక్ కాఫీకి సాధారణ కాఫీ కంటే ఎక్కువ ధర లభిస్తుంది. ఇది గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచుతుంది. ఆర్గానిక్ కాఫీలో రసాయన ఎరువులు, పురుగు మందులు ఉండవు. కాబట్టి ఇది ఆరోగ్యానికి మంచిది. ఆర్గానిక్ వ్యవసాయం పర్యావరణానికి హాని కలిగించదు. ఇది నేల, నీరు, గాలి కాలుష్యాన్ని తగ్గిస్తుంది. ఆర్గానిక్ కాఫీ సాగు గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. అరకు కాఫీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. కాఫీ తాగడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఈ కాఫీ తాగడం వల్ల టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాఫీ తాగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఇది శక్తిని పెంచుతుంది, అలసటను తగ్గిస్తుంది. అరకు కాఫీ ఆర్గానిక్ గుర్తింపు పొందడం వల్ల గిరిజన రైతులకు, పర్యావరణానికి, వినియోగదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# కాణిపాకం లో రోజా పూజలు

**చిత్తూరు: పెన్ పవర్:** చిత్తూరు జిల్లాలోని కాణిపాకం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంభు వెలసిన వరసిద్ధి వినాయక స్వామి ని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు మాజీ మంత్రి రోజా. ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశాసి వేద మంత్రాలతో మాజీ మంత్రి రోజా పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ కాణిపాక చైర్మన్ మోహన్ రెడ్డి, పాక్స్ ఎక్స్ - ప్రెసిడెంట్ తిరుమల్ రెడ్డి, శ్రీ హరి రెడ్డి, నగరి రూరల్ ఎక్స్ కన్వీనర్ హరి తదితరులు పాల్గొన్నా

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి...

**విజయవాడ, మార్చి 5, పెన్ పవర్:** విజయవాడ టీడీపీ నేత వంగవీటి రాధాకు రెండు మూడు రోజుల్లో గుడ్ న్యూస్ అందనుంది. ఆయనకు ఎమ్మెల్సీగా చేయడానికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ అవుతున్న నేపథ్యంలో బెజవాడ నేతగా ఆయన పేరును టీడీపీ అధినాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశాలు వంద శాతం ఉన్నాయి. ఇప్పటికే వంగవీటి రాధాకు ఈ మేరకు సిగ్నల్స్ కూడా అందినట్లు తెలిసింది. గత ఎన్నిల్లో టిక్కెట్ దక్కకపోయినా కూటమి పార్టీ లకోసం పనిచేయడాన్ని వంగవీటి రాధాకు ప్లస్ పాయింట్ గా మారింది. పార్టీని నమ్ముకుని ఉండటం, ఓటమిపాలయినా పార్టీని అంటిపెట్టుకుని ఉండటంతో చంద్రబాబు వంగవీటి రాధాకు ఫస్ట్ ప్రయారిటీ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారని తెలిసింది. వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చినా కాపు, కమ్మ సామాజికవర్గాలకు ఒకే స్థానంతో ఇచ్చినట్లవుతుందని భావిస్తున్నారు. వంగవీటి రాధా గత రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా ఒకసారి మాత్రమే ఎమ్మెల్యేగా గెలిచారు. అది కూడా 2004లో కాంగ్రెస్ నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఆయన అధికార పార్టీలో ఉండటం. ఆ తర్వాత వంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరి మరోసారి తన జెండాను మార్చేశారు. అయితే 2019ఎన్నికల్లో వంగవీటి రాధాకు టిక్కెట్ కేటాయించలేదు. ఇక అప్పటి నుంచి రాధా రాజకీయంగా ఇబ్బంది పడుతూనే ఉన్నారు. వంగవీటి ఇంటి పేరుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ తో ఆయన రాధా మంచి పేరున్నా ఆయనకు కలిసొచ్చే సమయం కోసం ఇప్పటి వరకూ వెయిట్ చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయి తొమ్మిది నెలలు గడిచినా పెద్దగా యాక్టివ్ గా లేకపోయినా అలాగే పార్టీకి విధేయుడిగా ఉంటూనే వస్తుండటం ఆయనకు కలసి వచ్చే అంశంగా చెప్పాలి. జనసేన నుంచి నాగబాబు పేరు ఎమ్మెల్సీ పదవికి ఖరాయింది. అయితే ఈ సమయంలో వంగవీటి రాధాకు ఇస్తారా? లేదా? అన్న చర్చ కూడా జరిగింది. కానీ నాగబాబు వేరు. వంగవీటి రాధా వేరు. ఇద్దరినీ వేర్వేరుగా చూడాలంటున్నారు. రంగా అభిమానులు ఎక్కువగా ఉన్న ఏపీలో ఆయన తనయుడికి ఎమ్మెల్సీ అవకాం కల్పిస్తే వారు కూడా రాజకీయంగా తమకు ఉపయోగపడతారని చంద్రబాబు అంచనా. అందుకే వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఫిక్స్ అయిందని టీడీపీ వర్గాల్లో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. నాలుగు స్థానాల్లో ఒకటి వంగవీటి రాధాకు కేటాయించిన కారణంగా భవిష్యత్ లో పార్టీకి మరింత అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే టీడీపీ అధినాయకత్వం ఎమ్మెల్సీ చేస్తామని చెప్పినా ఆ పార్టీ అధికారంలోకి రాలేకపోవడంతో వంగవీటి రాధా చట్టసభలకు దూరంగానే ఉన్నారు. వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడానికి నారా లోకేశ్ కూడా సుముఖంగా ఉన్నారు. ఇటీవల ఆయన ఆరోగ్యం బాగాలేనప్పుడు స్వయంగా చంద్రబాబు, లోకేశ్ లు వెళ్లి పరామర్శించి వచ్చారు. గత ఎన్నికల్లో ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు ఈ జాబితాలోనే వంగవీటి రాధాపేరు ఎంపిక చేయాలని నిర్ణయానికి వచ్చారంటున్నారు. అమరావతి రైతుల ఉద్యమానికి కూడా రాధా సహకరించారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడమే మంచిదని అని పార్టీ వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. శాసనమండలిలో ఎమ్మెల్సీ పదవులన్నీ కూటమికే రానుండటంతో అందులోతొలి జాబితాలోనే వంగవీటి రాధా పేరు ఉందన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈరోజు, రేపట్లో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముందని చెబుతున్నారు. వివాదాలకు దూరంగా ఉండే వంగవీటి రాధా కు పదవి ఇవ్వడం వల్ల కూటమి మొత్తానికి ఉపయోగకరమని మూడు పార్టీలు విశ్వసిస్తున్నాయి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు
7702262666

# రచీన్ రవీంద్ర మరో సెంచరీ.. సఫారీలపై కివీస్ పరుగుల వరద

లాహోర్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య రెండో సెమీస్

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్

సెంచరీ (108)తో కదంతొక్కిన రచిన్ రవీంద్ర

విలియమ్సన్‌తో కలిసి 164 పరుగుల భారీ భాగస్వామ్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో సౌతాఫ్రికాతో జరుగుతున్న సెమీ ఫైనల్ మ్యాచ్ లో న్యూజిలాండ్ బ్యాటింగ్ లో అదరగొడుతుంది. లాహోర్ వేదికగా గడాఫీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో రచీన్ రవీంద్ర సెంచరీతో కివీస్ భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి దూకుడుగా ఆడుతున్న రచీన్ 93 బంతుల్లో తన సెంచరీ మార్క్ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్ లో 12 ఫోర్లు ఒక సిక్సర్ ఉన్నాయి. ఓవరాల్ గా రచీన్ రవీంద్ర వన్డే కెరీర్ లో ఇది ఐదో సెంచరీ కాగా.. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో రెండోది. రచీన్ రవీంద్రతో పాటు స్టార్ బ్యాటర్ విలియంసన్ (64) హాఫ్ సెంచరీ చేయడంతో న్యూజిలాండ్ తొలి 32 ఓవర్లు ముగిసేసరికి వికెట్ నష్టానికి 201 పరుగులు చేసింది. క్రీజ్ లో రచీన్ రవీంద్ర (105), విలియంసన్ (72) ఉన్నారు. వీరిద్దరూ రెండో వికెట్ కు అజేయంగా 153 పరుగులు జోడించడం విశేషం. 21 పరుగులు చేసి యంగ్ ఔటయ్యాడు. ఈ దశలో క్రీజ్ లోకి వచ్చిన విలియంసన్, రచీన్ రవీంద్ర సఫారీ బౌలర్లను ఒక ఆటాడుకున్నారు. సింగిల్స్ తీస్తూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదారు. దీంతో అలవోకగా కివీస్ కు పరుగులు వచ్చాయి. మరో 18 ఓవర్లు ఉండడంతో ఈ మ్యాచ్ లో కివీస్ 350 పరుగుల స్కోర్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది.

# ఫిట్ నెస్ అంటే కోహ్లీదే.. ఒక్క మ్యాచ్‌లోనే 56 సింగిల్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** విరాట్ కోహ్లీ కేవలం బ్యాటింగ్ లోనే కాదు ఫిట్ నెస్ లోనూ టాప్ లో ఉంటాడు. ప్రపంచ క్రికెట్ లో అత్యుత్తమ ఫిట్ నెస్ కలిగిన ఆటగాళ్ల లిస్ట్ తీస్తే కోహ్లీ టాప్ లో ఉంటాడు. తన సక్సెస్ లో ఫిట్ నెస్ కీలక పాత్ర పోషించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్రౌండ్ లో చిరుతలా పరిగెత్తే కోహ్లీ.. వికెట్ల మధ్య వేగంగా పరిగెత్తడంలో దిట్ట. క్రీజ్ లోకి వచ్చినప్పటి నుంచి కోహ్లీ సింగిల్స్ పైనే ఎక్కువగా దృష్టి పెడతాడు. సింగిల్స్ తోనే ప్రత్యర్థికి చికాకు తెప్పిస్తాడు. బంతులే వృధా చేయకుండా సింగిల్స్ పై ఫోకస్ చేస్తూ ఇన్నింగ్స్ ను నిర్మిస్తాడు. దుబాయ్ వేదికగా ఆస్ట్రేలియాతో మంగళవారం (మార్చి 4) జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ ఘన విజయం సాధించింది. 265 పరుగుల లక్ష్య ఛేదనలో కోహ్లీ 84 పరుగులు చేసి మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడాడు. మొత్తం 96 బంతుల్లో 84 పరుగులు చేసిన కోహ్లీ ఇన్నింగ్స్ లో ఏకంగా 56 సింగిల్స్ ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కోహ్లీ ఇన్నింగ్స్ లో మొత్తం 67 శాతం పరుగులు సింగిల్స్ తీయడం ద్వారా వచ్చాయి. మొత్తం కోహ్లీ ఇన్నింగ్స్ లో 5 బౌండరీలు మాత్రమే ఉన్నాయి. జట్టు విజయం కోసం ఎలాంటి అనవసరపు షాట్స్ ఆడకుండా సింగిల్స్ తీస్తూనే కంగారులను విజయాన్ని దూరం చేశాడు. కోహ్లీ వన్డే కెరీర్ లో మొత్తం 5,870 సింగిల్స్ ఉన్నాయి. ఏ క్రికెటర్ వన్డే కెరీర్ లో కూడా ఇన్ని సింగిల్స్ లేకపోవడం విశేషం. శ్రీలంక దిగ్గజం కుమార్ సంగక్కర 5,503 సింగిల్స్‌తో ఈ జాబితాలో రెండవ స్థానంలో ఉండగా, మహేల జయవర్ధనే 4,789 సింగిల్స్‌తో మూడో స్థానంలో నిలిచాడు. భవిష్యత్తులో వన్డే ఫార్మాట్ లో కోహ్లీ సింగిల్స్ ను బ్రేక్ చేసే అవకాశం ఎవరికీ లేనట్టే కనిపిస్తుంది. ఏకపక్షంగా జరిగిన ఈ సెమీస్ ఫైట్ లో ఛేజ్ కింగ్ విరాట్ కోహ్లీ (98 బాల్స్‌లో 5 ఫోర్లతో 84) మరోసారి మాస్టర్ క్లాస్ ఆట చూపెట్టడంతో చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఐదోసారి ఫైనల్లోకి అడుగుపెట్టింది. అతనికి తోడు శ్రేయస్ అయ్యర్ (45), కేఎల్ రాహుల్ (42 నాటౌట్) అండగా నిలవడంతో.. మంగళవారం జరిగిన తొలి సెమీస్‌లో ఇండియా 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించింది. తొలుత ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 రన్స్‌కు ఆలౌటైంది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (96 బాల్స్‌లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 73), అలెక్స్ క్యారీ (57 బాల్స్‌లో 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 61) రాణించారు.

# న్యూజిలాండ్ తరపున ఒకే ఒక్కడు: 19 వేల పరుగుల క్లబ్‌లో విలియంసన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ చరిత్ర సృష్టించాడు. లాహోర్ వేదికగా గడాఫీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో తన పేరిట అరుదైన రికార్డ్ లిఖించుకున్నాడు. ఈ మ్యాచ్ లో 27 పరుగుల వద్ద 1900 పరుగులను పూర్తి చేసుకొని న్యూజిలాండ్ తరపున ఈ ఘనత సాధించిన తొలి బ్యాటర్ గా నిలిచాడు. విలియమ్సన్ 3 ఫార్మాట్ లలో 440 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. 19 వేల పరుగుల క్లబ్ లోకి ఎంట్రీ ఇచ్చిన నాలుగో ఫాస్టెస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. 19000 అంతర్జాతీయ పరుగులు వేగంగా పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ (399) అగ్ర స్థానంలో ఉన్నాడు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ (432) రెండవ స్థానంలో నిలిచాడు. బ్రియాన్ లారా (433) మూడవ స్థానంలో ఉన్నాడు. ఈ ముగ్గురి తర్వాత 440 ఇన్నింగ్స్ ల్లో 19 వేల పరుగులను పూర్తి చేసుకున్న నాలుగో ఫాస్టెస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. ఓవరాల్ గా ఈ ఘనత సాధించిన సాధించిన 16వ ఆటగాడు విలియంసన్. ఈ క్రమంలో అన్ని ఫార్మాట్లలో 18,995 పరుగులు చేసిన ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ను అధిగమించాడు. అంతేకాదు ఈ మ్యాచ్ లో 10 పరుగులు పూర్తి చేసుకున్న తర్వాత న్యూజిలాండ్ తరపున ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతకముందు ఈ రికార్డ్ స్టీపెన్ ఫ్లెమింగ్ పేరిట ఉంది. ఫ్లెమింగ్ 13 ఇన్నింగ్స్‌లలో 441 పరుగులు చేయగా.. విలియంసన్ ఈ రికార్డ్ అధిగమించాడు. రచీన్ రవీంద్రతో పాటు స్టార్ బ్యాటర్ విలియంసన్ (64) హాఫ్ సెంచరీ చేయడంతో న్యూజిలాండ్ తొలి 32 ఓవర్లు ముగిసేసరికి వికెట్ నష్టానికి 201 పరుగులు చేసింది. క్రీజ్ లో రచీన్ రవీంద్ర (105), విలియంసన్ (72) ఉన్నారు. వీరిద్దరూ రెండో వికెట్ కు అజేయంగా 153 పరుగులు జోడించడం విశేషం.

# శ్రీలీలను భాగ్య శ్రీ బోర్సే పక్కకు నెట్టేసిందా?

కాల్విన్ క్లీన్ లోదుస్తుల లో దిశా పటానీ స్టన్స్





సాధారణ శైలిలో కేతిక యొక్క అద్భుతమైన స్నాప్‌షాట్‌లు



తెలుగు అమ్మాయి శ్రీలీల కెరీర్ ప్రారంభించి ఐదేళ్లు అవుతుంది. నటిగా మంచి గుర్తింపును సంపాదించుకుంది. యువతలో క్రేజీ బ్యూటీగానూ పాపులర్ అయింది. కానీ అమ్మడి టాలీవుడ్ కెరీర్ మాత్రం ఆశించిన విధంగా సాగలేదు. ఫెయిల్యూర్స్ తో పాటు అమ్మడికి సక్సెస్ లు ఉన్నాయి. కానీ అవకాశాలు మాత్రం ఆశించిన విధంగా రాలేదు అన్నది వాస్తవం. ఈ విషయంలో శ్రీలీలను భాగ్య శ్రీ బోర్సే పక్కకు నెట్టేస్తుందా? అన్న అనుమానాలు తెరపైకి వస్తున్నాయి.'మిస్టర్ బచ్చన్' తో భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఆ సినిమా డిజాస్టర్ అయింది. కానీ ప్రస్తుతం అమ్మడి లైనప్ లో ఉన్న జాబితా చూస్తే స్టన్ అవ్వాల్సిందే . ఒక్క క్షణం ఆలోచిస్తే ఈ ఛాన్సులన్నీ శ్రీలీలకు ఎందుకు రాలేదు? అనిపిస్తుంది. ప్రస్తుతం భాగ్య శ్రీ బోర్సే విజయ్ దేవరకొండకు జోడీగా 'కింగ్ డమ్' లో నటిస్తోంది. అలాగే కోలీవుడ్ లో దుల్కర్ సల్మాన్ సరసన 'కాంత'లోనూ నటిస్తోంది.సూర్య కథనాయకుడిగా వెంకీ అట్లూరీ చిత్రంలోనూ ఈ భామనే హీరోయిన్ గా ఎంపికైంది. ఇక ఎనర్జిటిక్ స్టార్ రామ్ కొత్త చిత్రంలో సైతం భాగ్యనే నటిస్తోంది. మరోవైపు ప్రభాస్ హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించాల్సిన ప్రాజెక్ట్ కు భాగ్య శ్రీ బోర్సేనే ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఇవన్నీ కూడా పాన్ ఇండియా ప్రాజెక్ట్ లే. ఒకేసారి ఇన్ని పాన్ ఇండియా చిత్రాల్లో అవకాశం అంటే చిన్న విషయం కాదు.ఆ పరంగా భాగ్య శ్రీ నక్క తోక తొక్కినట్లే. అయితే వీటిలో కొన్ని అవకాశాలు శ్రీలీలకు రావాల్సినవి భాగ్య శ్రీకి వచ్చాయి? అన్నది ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తోన్న మాట. కొన్ని రొమాంటిక్ సన్నివేశాల్లో శ్రీలీల ముందుకు వస్తుందా? రాదా? అన్న సందేహంలో దర్శక, నిర్మాతలు భాగ్య శ్రీని తీసుకున్నట్లు వినిపిస్తుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com